**రిపోర్టర్లు కావలెను**

కడప జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు.. నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) మైదుకూరు,రాజంపేట, రైల్వే కోడూరు, బద్వేలు, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి మరియు పులివెందులకు రిపోర్టర్లు కావలెను.

కడప జిల్లా బ్యూరో
9866445574

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను**

నెల్లూరు జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) కందుకూరు,ఉదయగిరి, కావలి, కొవ్వూరు, నెల్లూరు మరియు నెల్లూరు రూరల్ రిపోర్టర్లు కావలెను.

నెల్లూరు జిల్లా బ్యూరో : 9000847121
స్టాఫ్ రిపోర్టర్ : 77802 03352

సంపుటి 7 | సంచిక 249 | కర్నూలు | బుధవారం, 24 జనవరి 2024 | పేజీలు 09 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# చంద్రబాబుకు ఇంటాబయటా స్టార్ కాంపెయినర్లే..





## జనసేన, బీజేపీ, కాంగ్రెస్‌లోనూ ఉన్నారు

- అమరావతిలో బినామీలు ఉన్నట్లుగా.. పార్టీల్లోనూ బినామీలు
- నాకు మాత్రం ప్రజలే స్టార్ కాంపెయినర్లు
- ఉరవకొండలో ఆసరా నిధుల పంపిణీలో సీఎం జగన్ విసుర్లు



ఏమంచీ చేయని చంద్రబాబుకు స్టార్ కాంపెయినర్లు ఉన్నారని..తనకు అలాంటి వారు లేదరని, పైన దేవుడు కింద మీరు ఉన్నారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. తను మంచిచేస్తున్నందున లబ్ధిపొందుతున్న వారే తన స్టార్ కాంపెయినర్లని అన్నారు.ఉరవకొండలో వైఎస్ఆర్ ఆసరా నిధులకు బటన్ నొక్కే కార్యక్రమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సోదరి షర్మిలపై కూడా పరోక్ష విమర్శలు చేశారు. ఆమె చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్‌గా మారారని విమర్శలు గుప్పించారు. ఏపీలో చంద్రబాబుకు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారన్నారు. వారిలో బీజేపీలో కొంత మంది ఉన్నారని.. పక్క రాష్ట్రంలో ఉండే దత్తపుత్రుడు కూడా చంద్రబాబు స్టార్ క్యాంపెయినరేన్నారు. రాష్ట్రాన్ని చీల్చిన కాంగ్రెస్ పార్టీలోనూ కొత్తగా కొందరు స్టార్ క్యాంపెయినర్లు చంద్రబాబు కోసం చేరారని ఆరోపించారు. – శ్రీచక్ర, అనంతపురం

2



# రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత

- అడుగుడుగనా బారికేడ్లు ఏర్పాటు
- గౌహతి సిటీలోకి రాకుండా నిషేధాజ్ఞలు
- రాహుల్ నక్సల్స్ పంథా అనుసరిస్తున్నారు
- మండిపడ్డ సిఎం హిమంత బిశ్వశర్మ
- రాహుల్‌పై కేసు పెట్టాలని పోలీసులకు ఆదేశం
- తన యాత్రతో బిజెపిలో భయం పట్టుకుందన్న రాహుల్



**గౌహతి, జనవరి 23(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రను అస్సాం పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా సరిహద్దుల వద్ద బారికేడ్లను ఏర్పాటుచేశారు. అయినప్పటికీ దూసుకురావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం తర్వాత రాహుల్ యాత్ర అస్సాం నుంచి నాగాలాండ్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. తిరిగి మంగళవారం ఉదయం ఇరు రాష్ట్రాల సరిహద్దుకు చేరుకున్న రాహుల్.. స్థానిక యువతతో సంభాషించారు. అక్కడి నుంచి గువాహటి నగరానికి బయల్దేరారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తమ యాత్ర మార్గాన్ని మార్చు కోవాలని అంతకుముందు అస్సాం ప్రభుత్వం ఆదేశించింది. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా గువాహటిలో యాత్రకు అనుమతించడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఉదయం వెల్లడించారు. నగర బైపాస్ మీదుగా వెళ్లాలని సూచించారు. కానీ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గువాహటి చేరుకున్నారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బారికేడ్లను దాటుకుని కార్యకర్తలు దూసుకొస్తుండగా పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ అక్కడే ఉన్నారు. ఈ ఉద్రిక్తతలపై రాహుల్ మాట్లాడుతూ..ఇదే మార్గంలో బజ్‌రంగ్ దళ్ యాత్ర చేపట్టింది. భాజపా చీఫ్ నడ్డాజీ ర్యాలీ నిర్వహించారు. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఇప్పుడు మాత్రం మాకు బారికేడ్లు పెట్టారు. మేం వాటిని మాత్రమే దాటాం. చట్టాన్ని అతిక్రమించలేదని అన్నారు. దీనిపై అస్సాం సీఎం హిమంత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇది మా సంస్కృతి కాదు. మాది శాంతియుత రాష్ట్రం. ఇలాంటి నక్సలైట్ వ్యూహాలకు మేం వ్యతిరేకం. ఘర్షణలు జరిగేలా కార్యకర్తలను రెచ్చగొట్టినందుకు గానూ రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించా. కాంగ్రెస్ తమ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వీడియోలనే సాక్ష్యాలుగా పరిగణించాలని చెప్పా అని సీఎం వెల్లడించారు. సోమవారం కూడా రాహుల్ యాత్ర సందర్భంగా అస్సాంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రముఖ వైష్ణవ సాధువు శ్రీమంత్ శంకర్‌దేవ జన్మస్థలి బతద్రవ సత్రను దర్శించుకోకుండా రాహుల్‌ను అడ్డుకున్నారు. దీనిపై ఆయన తీవ్ర ఆగ్రహం (మిగతా 8లో..)

# మీరు కట్టిన రాజధాని.. పోలవరం చూపిస్తారా ?

అభివృద్ధి ఎక్కడో చూపితే అక్కడికే వస్తా

నాతోపాటుమేధావులు, ప్రతిపక్షాలూ వస్తాయి

వైవీ సుబ్బారెడ్డికి సవాల్ విసిరిన షర్మిల

శ్రీకాకుళం నుంచి జిల్లా పర్యటనలు ప్రారంభం

బస్సులో ప్రయాణిస్తూ ప్రజలతో మమేకం

2





# లోకేశ్‌కు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి, జనవరి23(శ్రీచక్ర) :**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు జనసేన అధినేత పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర చేపట్టి ప్రజలతో మమేకం కావడంలో లోకేష్ తనదైన పంథాను అనుసరించారన్నారు. ప్రజా సమస్యలు చూస్తూ, రాజకీయ ఒత్తిళ్లతో సామాన్యులు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో స్వయంగా తెలుసుకున్నార న్నారు. లోకేష్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సంతోషాలను అందించాలని కోరుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# భూదాన్‌పోచంపల్లికి నకిలీల బెడద

- ఇక్కత్ ప్రింటెడ్ చీరల అమ్మకం
- నకిలీలపై ఫిర్యాదుతో విజిలెన్స్ దాడులు

**భూదాన్‌పోచంపల్లి, జనవరి23(శ్రీచక్ర) :**

భూదాన్ పోచంపల్లి ఇక్కత్ చీరలకు నకిలీచెద పట్టింది. ఇక్కడి షాపుల్లో చీరలు అంటే నమ్మకంగా కొనుగోలు చేస్తారన్న బరోసాతో కొందరు సూరత్ నకిలీ ఇక్కత్ ప్రింటెడ్ చీరలు అమ్ముతున్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో కొన్ని షాపులు నకిలీ ఇక్కత్ చీరలు, నకిలీ ప్రింటెడ్ చీరలను విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో విజిలెన్స్ అధికారులు మంగళవారం నాడు తనిఖీలు చేపట్టారు. హ్యాండ్లూమ్ షాపుల నుంచి నకిలీ ప్రింట్ ఉన్న చీరలను స్వాధీనం చేసుకున్నారు. ఆ షాపు యజమానులకు నోటీసులు ఇచ్చారు. ఆ చీరలను పరిశీలించి చూస్తే తప్ప నకిలీవి అని తెలియదు. అచ్చం సూరత్ నుంచి తీసుకొచ్చిన చీరల మాదిరిగా కనిపించాయి. ఇక్కత్ చీరలు అంటే భూదాన్ పోచంపల్లి పెట్టింది పేరు. ఆ చీరలు ఇక్కడే పుట్టాయని చెబుతుంటారు. చీరలకు రంగులు వేసే సంప్రదాయ పద్ధతిని ఇక్కత్ అని పిలుస్తారు. చీరకు ఎక్కడ రంగు వేయాలో ఊహించుకొని అక్కడ వేస్తారు. ఈ పద్ధతిని రెసిస్ట్ డైయింట్ అంటారు. దారాలకు రంగులేసి, డిజైన్లను వేస్తారు. పురాతన పద్ధతుల్లో రెసిస్ట్ డైయింగ్ ఒకటి. పోచంపల్లి ఇక్కత్ చీరలు 1800 కాలంలోనే మంచి పేరు గడించాయి. పోచంపల్లిలో దాదాపు 10 వేల కుటుంబాలు ఉన్నాయి. ఆ కుటుంబాల జీవన ఆధారం చీరల నేయడమే. ఇక్కత్‌ను ఒక చీరల్లో కాదు సల్వార్లు, స్కర్ట్, అనార్కలీ, లెహంగాల్లో కూడా ఉపయోగిస్తారు. చీరల ప్రామాణికతను నిర్ధారించే జియగ్రాఫికల్ ఇండికేటర్ 2005లో పోచంపల్లికి లభించింది. పోచంపల్లి చీరలను సెలబ్రిటీలు ధరించారు. ఐశ్వర్యరాయ్ తన పెళ్లి, రిసెప్షన్‌లో పోచంపల్లి చీర కట్టుకున్నారు. అయితే ఇక్కత్‌కు కొందరు చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. భూదాన్ పోచంపల్లిలో గల షాపుల్లో కొందరు నకిలీ చీరలను విక్రయిస్తున్నారు. ఇతర చోట్ల నుంచి తక్కువ ధరకు తీసుకొచ్చి జనాలను మోసం చేస్తున్నారు. వారిని బురిడి కొట్టించి మోసం చేస్తున్నారు. విజిలెన్స్ అధికారుల సోదాలతో కొన్ని షాపు నిర్వాహకులు చేస్తోన్న మోసం బట్టబయలైంది. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో వస్త్ర దుఖానాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్‌మెంట్స్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇక్కత్ వస్త్రాలను పోలిన డూప్లికేట్ చీరలను అమ్మకాలు జరుపుతున్నారన్న సమాచారంతో 15 మంది బృందంతో వస్త్ర దుఖానాల్లో తనిఖీలు చేపట్టారు. షాపుల్లో ప్రస్తుతం ఉన్న స్టాక్, బిల్లులను వారు పరిశీలించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఇక్కత్ చీరలకు బదులుగా సూరత్ నుంచి ప్రింటింగ్ చీరలు తీసుకొచ్చి ఇక్కత్ చీరెలు పేరుతో విక్రయిస్తున్నారనే సమాచారంతో ఉన్నతాధికారుల సూచన మేరకు తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# వైసీపీకి వరుస షాక్‌లు

- పార్టీకి, ఎంపీకి రాజీనామా చేసిన ఎంపీ
- జగన్ నిర్ణయంతో లావు శ్రీకృష్ణదేవరాయులు రాజీనామా

**గుంటూరు, జనవరి23(శ్రీచక్ర) :**

వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. టికెట్ దక్కని నేతలు... పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకి రాజీనామా చేశారు. పార్లమెంట్ సభ్యత్వానికి సైతం గుడ్ బై చెప్పారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీచేసిన లావు శ్రీకృష్ణదేవ రాయలు... తొలిసారి ఎంపీగా గెలుపొందారు. ఈసారి గుంటూరు నుంచి పోటీ చేయాలని వైసీపీ హైకమాండ్ ఒత్తిడి చేయడంతో... పోటీ చేసేందుకు నిరాకరించారు. నర్సరావుపేట నుంచే పోటీ చేస్తానని...గుంటూరుకు మారేది లేదని తెగేసి చెప్పారు. వైసీపీ నర్సరావుపేట టికెట్ ఇవ్వకపోవడంతో...ఆ పార్టీకి రాజీనామా చేశారు. నర్సరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి కొత్త అభ్యర్థిని బరిలోకి దించాలని వైసీపీ హైకమాండ్ భావించింది. లావు శ్రీకృష్ణదేవరాయలును గుంటూరు నుంచి పోటీ చేయాలని సూచించింది. దీనికి ఆయన అంగీకరించలేదు. రాజకీయంగా కొత్త అనిశ్చితి ఏర్పడిందని, అందుకు తానే బాధ్యుడినని ప్రకటించారు లావు శ్రీకృష్ణదేవరాయలు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు...లావు శ్రీకృష్ణదేవరాయలును కలిసేందుకు బయలుదేరారు. లావు శ్రీకృష్ణదేవరాయలు మార్చవద్దంటూ పల్నాడు జిల్లాకు చెందిన నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డిలు అధిష్ఠానాన్ని కోరారు. గత పది రోజులుగా అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కూడా ఇదే విషయాన్ని చెప్పారు. ఇంతలోనే లావు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా చేశారు.

# నేడు పరిటాల వర్ధంతి

**అనంతపురం, జనవరి23(శ్రీచక్ర) :**

దివంగత పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 24న పరిటాల రవీంద్ర వర్ధంతి నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. తనయుడు పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అభిమానులు స్వచ్ఛందంగా తరలిరానుండడంతో వారికి ఎలాంటి లోటుపాట్లూ లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్ధంతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ..పరిటాల రవీంద్ర వర్ధంతి రోజును అభిమానులు ఎన్నటికీ మరవరని, అందుకే వారికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# వైసీపీ అక్రమాలపై పోరు

**కడప, జనవరి23(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించి 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యమని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను పెంచి నడ్డి విరుస్తుందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగస్తులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా అడ్డుకోవడం ఒకవైపు, మరోవైపు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం వైసీపీ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమమును జయప్రదం చేయడం లక్ష్యంగా టిడిపి కార్యకర్తలు పనిచేయాలన్నారు.

# చంద్రబాబుకు ఇంటాబయటా స్టార్ కాంపెయినర్లే

- జనసేన, బీజేపీ, కాంగ్రెస్‌లోనూ ఉన్నారు
- అమరావతిలో బినామీలు ఉన్నట్లుగా..పార్టీల్లోనూ బినామీలు
- నాకు మాత్రం ప్రజలే స్టార్ కాంపెయినర్లు
- ఉరవకొండలో ఆసరా నిధుల పంపిణీలో సీఎం జగన్ విసుర్లు

**అనంతపురం, జనవరి23(శ్రీచక్ర) :**

ఏమంచీ చేయని చంద్రబాబుకు స్టార్ కాంపెయినర్లు ఉన్నారని..తనకు అలాంటి వారు లేదరని, పైన దేవుడు కింద మీరు ఉన్నారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. తను మంచిచేస్తున్నందున లబ్ధిపొందుతున్న వారే తన స్టార్ కాంపెయినర్లని అన్నారు. ఉరవకొండలో వైఎస్ఆర్ ఆసరా నిధులకు బటన్ నొక్కే కార్యక్రమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సోదరి షర్మిలపై కూడా పరోక్ష విమర్శలు చేశారు. ఆమె చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్‌గా మారారని విమర్శలు గుప్పించారు. ఏపీలో చంద్రబాబుకు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారన్నారు. వారిలో బీజేపీలో కొంత మంది ఉన్నారని.. పక్క రాష్ట్రంలో ఉండే దత్తపుత్రుడు కూడా చంద్రబాబు స్టార్ క్యాంపెయినరేన్నారు. రాష్ట్రాన్ని చీల్చిన కాంగ్రెస్ పార్టీలోనూ కొత్తగా కొందరు స్టార్ క్యాంపెయినర్లు చంద్రబాబు కోసం చేరారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేరింది ఆయన సోదరి షర్మిలనే కాబట్టి.. షర్మిలను ఉద్దేశించి చేసినవేనని స్పష్టమవుతోంది. పసుపు కమలాల మనుషులు బాబుకు స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. ఇంకా స్టార్ క్యాంపెయినర్‌లు చాలామందే ఉన్నారు. అమరావతిలో బాబు బినామిలు ఉన్నట్లే.. ఇతర పార్టీల్లో చంద్రబాబు బినామిలు స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. కొందరు టీవీల్లో విశ్లేషకులు, మేధావుల పేరిట టీవీల్లో కూడా కనిపిస్తారని సీఎం జగన్ విమర్శించారు. చెడు మాత్రమే చేసిన చరిత్ర ఉన్న చంద్రబాబు నాయుడికి గజ దొంగల ముఠా ఉంది. ఆయనకు మంచి చేసిన ఘనతే లేదు. పాలనతో మోసం చేసిన ఘనతే ఉందని విమర్శించారు. ఏం చేయని ఆయనకు ఇంత మంది స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. బాబును భుజాన మోసే ముఠా చాలామందే ఉన్నారు. జెండాలు జత కట్టిన వాళ్లంతా అనుకుంటున్నారని మండిపడ్డారు. తనకు అలాంటివారు ఎవరూ లేరన్నారు. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టో లో చంద్రబాబు హామీ ఇచ్చారని.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టో చెత్త బుట్టలో పడేశాడు. అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన ఆ మాట గాలి కొదిలేశాడు. అక్టోబర్ 2016 నుంచి ఆ అక్కాచె÷-లలెమ్మలకు సున్నా వడ్డీ పథకం రద్దు చేశాడు. అప్పట్లో.. పొదుపు సంఘాల రుణాలు కాస్త.. తడిసి మొపెడు అయ్యి వడ్డీలు, చక్రవడ్డీలు కట్టుకునే పరిస్థితికి వచ్చింది. పొదుపు సంఘాల అక్కాచె÷-లలెమ్మలు ఒక్క మోసంతో చంద్రబాబు నాయుడిగారి ఆటతో నష్టం జరిగిందని.. దెబ్బ పడింది అనడానికి ఇదే ఉదాహరణ. చంద్రబాబు మోసానికి ఏ గ్రేడ్, బీ గ్రేడ్ సంఘాలు కూడా కిందకు పడిపోయాయన్నారు. గతంలో జన్మభూమి కమిటీ స్థాయి నుంచి సీఎం స్థాయి దాకా లంచాలిస్తేనే పనులు జరిగేవని.. ఇప్పుడు పారదర్శకంగా సంక్షేమం అర్హులకు అందుతోందని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా ఓ పాలన ఉండేది. అప్పుడు కూడా ఒకే రాష్ట్రం.. ఇదే రాష్ట్రం. ఇదే బ్జడెట్. మారిందల్లా కేవలం ముఖ్యమంత్రే. మిగిలినవి మామూలే. అప్పుల గ్రోత్ రేటు కూడా తక్కువే. మీ బిడ్డ ప్రభుత్వంలో అక్కచె÷-లలెమ్మమ ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయ న్నారు. గతంలో దోచుకో పంచుకో తినుకో ఉండేది. ఇప్పుడు మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు.. నేరుగా మీ ఖాతాల్లోనే డబ్బు జమ అవుతోంది. తేడా గమనించమని కోరుతున్నానన్నారు. ఏనాడూ మంచి చేయని చరిత్ర ఉన్న చంద్రబాబు కోసం పక్క రాష్ట్రం.. పక్క పార్టీల్లోనూ స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారని.. మంచినే నమ్ముకున్న తనకు అలాంటి వాళ్ల అవసరం తనకు ఏమాత్రం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఉరవకొండ లో వైఎస్సార్ ఆసరా నిధుల జమ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాల కూటమి రాజకీయంపై విసుర్లు విసిరారు. ఏమీ చేయని వారికి, చెడు మాత్రమే చేసిన చరిత్ర ఉన్న వారికి, చంద్రబాబుకు, ఆయన ఎల్లో మీడియాకు, ఆయన గజదొంగల ముఠా, ఆయనకు తోడు పత్రికుల, చానళ్లు వీళ్లందరికీ తోడు ఒక దత్తపుత్రుడు. రోజూ ఇలాంటి వారికి సమాధానం ఇవ్వాల్సి రావడమే నిజంగా కలికాలం అనిపిస్తుంది. ప్రతి ఇంట్లోనూ జరిగిన మంచి కనిపిస్తోంది. అయినా రోజూ అబద్దాలు, ఎక్కువ మంది వాళ్లవైపు ఉన్నారు కాబట్టి, టీవీ చానళ్లు ఉన్నాయి కాబట్టి రోజూ అబద్దాలతో వద్దించడం, దానికి కూడా సమాధానాలు చెప్పుకోవాల్సిన పరిస్థితి అంటే దీన్నే కలికాలం అంటారని విమర్శలు చేశారు. మంచీ చేయకపోయినా, ఏ స్కీములూ ఆయన అమలు చేయకపోయినా కూడా కేవలం మోసాలే ఆయన చేసినప్పటికీ చంద్రబాబు కేమో స్టార్ క్యాంపెయినర్లు దండిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బాబు కోసం చంద్రబాబును భుజాని కెత్తుకొని మోసే ముఠా. చాలా మంది ఉన్నారు. మన రాష్ట్రంలో ఎవరూ ఉండరు. వాళ్లు ఇళ్లు, కాపురాలు,సంసారాలు పక్క రాష్ట్రంలో ఉంటాయి. పక్క రాష్ట్రంలో పర్మినెంట్ రెసిడెంట్‌గా ఉన్న దత్తపుత్రుడు స్టార్ క్యాంపెయినర్ అయితే, చంద్రబాబు వదినగారు.. ఆమె పక్కపార్టీలోకి వెళ్లి చంద్రబాబుకు మరో స్టార్ క్యాంపెయినర్. ఆయన వదిన అంటే అందరికీ తెలిసే ఉంటుంది. పక్క రాష్ట్రంలో శాశ్వతంగా ఉంటున్న ముగ్గురు మీడియా అధిపతులు. అక్కడున్న ఆ మీడియా అధిపతులు కూడా బాబుకు స్టార్ క్యాంపెయినర్లే. అభివృద్ధి చేయని వారికి, ప్రజలకు ఏ మంచీ చేయని వారికి, ప్రజలకు మోసాలే చేసిన వారికి ఈ రాష్ట్రానికి కూడా అన్యాయం చేసిన వారికి ఇంత మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు గానీ, ప్రతి పేద ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించిన మీ బిడ్డకు, ప్రతి పేద ఇంటికీ మంచి చేసిన మీ బిడ్డకు ఎలాంటి స్టార్ క్యాంపెయినర్లూ లేరు. కానీ మీ బిడ్డ వీళ్లందరినీ నమ్ముకోలేదు. వీళ్లందరికీ ఈ సందర్భంగా చెప్పాలనుకుంటున్నాడు. వీళ్లందరికన్నా ఎక్కువ స్టార్ క్యాంపెయినర్లు మీ బిడ్డకు ఉన్నారని చెప్పడానికి సంతోషపడుతున్నాడు. మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లు ఎవరో తెలుసా..ఈ జెండాలు జతకట్టిన వారంతా అనుకుంటున్నారు.. మీ బిడ్డకకు స్టార్ క్యాంపెయినర్లు లేరని.. వారికీ నాకూ తేడా ఏమిటో తెలుసా.. కుట్రలు, కుతంత్రాలతో జెండాలు జతకట్టడమే వారి ఎజెండా.. జనంగుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ ఎజెండా.. కాబట్టే వారికి భిన్నంగా నాకున్నంత మంది స్టార్ క్యాంపెయినర్లు, దేశ చరిత్రలోనే కాదు.. రాజకీయ చరిత్రలోనే ఎవరూ ఉండరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు. మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లు.. మీరేనని అన్నారు. పైన దేవుడు..కింద మేరంతా ఉన్నారని అన్నారు. ఆ మంచి జరిగిన ఆ ప్రతి ఇల్లూ.. ఆ ప్రతి ఇంట్లో ఉన్న నా అక్కచె÷-లలెమ్మలందరూ మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. ఒక వైయస్సార్ ఆసరా అందుకున్న నా అక్కచె÷-లలెమ్మలంతా 80 లక్షల మంది అక్కచె÷-లలెమ్మలు మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. సున్నావడ్డీ అందుకున్న కోటి మందికిపైగా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. 57 లక్షల మంది తల్లులు, కోటికిపైగా ఉన్న ఆ పిల్లలు వీళ్లంతా కూడా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. చేయూత అందుకున్న 31 లక్షల మంది నా అక్కచె÷-లలెమ్మలు వీరంతా కూడా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. 31 లక్షల మంది ఇళ్ల పట్టాలందుకున్న నా అక్కచె÷-లలెమ్మలు, వాళ్ల కుటుంబాలు, అందులో 22 లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ఈ కుటుంబాలన్నీ కూడా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. రైతు భరోసా అందుకుంటున్న అరకోటికిపైగా ఉన్న 52 లక్షల మంది ఆ రైతన్నలందరూ మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. నెలనెలా పెన్షన్లు అందుకుంటున్న 65 లక్షల మంది నా అవ్వాతాతలు, నా వికలాంగులు, వికలాంగ సోదరులు, అక్కచెల్లెమ్మలు, వితంతు అక్కచె÷-లలెమ్మలు వీళ్లందరూ మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లేనని అన్నారు.

# మీరు కట్టిన రాజధాని.. పోలవరం చూపిస్తారా ?

- అభివృద్ధి ఎక్కడో చూపితే అక్కడికే వస్తా
- నాతోపాటుమేధావులు, ప్రతిపక్షాలూ వస్తాయి
- వైవీ సుబ్బారెడ్డికి సవాల్ విసిరిన షర్మిల
- శ్రీకాకుళం నుంచి జిల్లా పర్యటనలు ప్రారంభం
- బస్సులో ప్రయాణిస్తూ ప్రజలతో మమేకం



**శ్రీకాకుళం, జనవరి23(శ్రీచక్ర) :**

అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపిస్తే వచ్చి చూడానికి తాను సిద్ధంగా ఉన్నానని వైసిపికి కాంగ్రెస్ ఏపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. జిల్లా పర్యటనల్లో ఉన్న షర్మిల వైసీపీ నేతలకు ఘాటు రిప్లై ఇచ్చారు. వైవీ సుబ్బారెడ్డి చెప్పనట్టు చర్చకు తాను సిద్ధమని తనతోపాటు మేధావులు, ప్రతిపక్షనేతలు వస్తారని టైం ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై జగన్‌ను అన్నయ్యగారూ అని పిలుస్తానంటూ కామెంట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్‌గా నియమితురాలైన వైఎస్ షర్మిల జిల్లాల పర్యటన ప్రారంభించారు. సోమవారం ఆమె ప్రకటించినట్టుగానే ఎన్నికలకు ముందు ఆమె శ్రీకాకుళం జిల్లాల్లో పర్యటించి.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత ఉత్తరాంధ్ర జిల్లాల్లోని కీలకమైన శ్రీకాకుళం నుంచి షర్మిల తన యాత్రను ప్రారంభించారు. జిల్లాలోని పలాస నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సు ఎక్కిన షర్మిలా రెడ్డి ఇచ్ఛాపురం వరకు బస్సులోనే ప్రయాణించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్, ఏపీసీసీ మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి తదితరులు ఉన్నారు. పలాస నుంచి బస్సులో ప్రయాణించిన వైఎస్ షర్మిల.. ఈ సందర్భంగా బస్సులోని ప్రయాణికులతో ముచ్చటించారు. సాధారణ ప్రయాణికుల మాదిరిగా వారి పక్కనే కూర్చున్న షర్మిల రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పరిస్థితులు, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వారికి జరుగుతున్న ప్రయోజనం వంటివాటిని కూడా ఆరా తీశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలను మీడియా పలకరించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి సుబ్బారెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అభివృద్ధి లేదన్న షర్మిల వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇస్తూ.. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని, ఎవరు వచ్చినా.. అభివృద్ధి ఎక్కడ ఎలా జరిగిందో చూపిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా జగన్‌రెడ్డి అని సంబోధించడాన్ని వైవీ తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలపై షర్మిల స్పందిస్తూ.. సుబ్బారెడ్డి గారు. .జగన్ రెడ్డిగారు అనటం నచ్చలేదంటున్నారు. సరే జగన్ అన్నగారూ అనే అందాము. దానికి ఏమీ అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. వైవీ సుబ్బారెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి చూపిస్తామన్న వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల స్పందించారు. వైవీ సుబ్బారెడ్డి గారు ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపిస్తామన్నారు. మేము చూడటానికి సిద్దంగా ఉన్నాం. టైం,డేట్ మీరు చెప్పిన సరే,మమ్మల్ని చెప్పమన్నా సరే రెడీ. మీరు చేసిన అభివృద్ధి చూసేందుకు మేమే కాదు, మీడియా, మేధావులు, ప్రతిపక్ష పార్టీల వారు కూడా వస్తారు. మీరు చేపట్టిన అభివృద్ధి, మీరు నిర్మించిన రాజధాని ఎక్కడ, మీరు కట్టిన పోలవరం ప్రాజెక్టు ఎక్కడ? మీరు నడుపుతున్న మెట్రో ఎక్కడో చూపించండి. చూడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నాం. చూపించండి‘ అని షర్మిల వ్యాఖ్యానించారు. వైవీ సుబ్బారెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్న వైఎస్ షర్మిల ప్రకటించడంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీలమధ్య రాజకీయం మరింత వేడెక్కింది. అభివృద్ధి చూపించాలని షర్మిల సవాల్ విసరడంతో ఇప్పుడు వైవీ ఎలా స్పందిస్తారు? ఎక్కడ అభివృద్ధి చూపిస్తారు? లేక.. సాధారణ రాజకీయ సవాళ్ల ప్రతిసవాళ్లుగానే ఈ అంశాన్ని వదిలేస్తారా? అనేది ఆసక్తిగా మారింది. ఎన్నికలకు ముందు.. అభివృద్ధి విషయాన్ని లేవనెత్తడం.. సవాళ్లు విసురుకోవడం, టైం-డేట్ వంటి కామెంట్లు చేయడం మరింతగా రాజకీయ సెగ పెంచిందనే చెప్పాలి. చూడాలి ఏం జరుగుతుందో. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్సెస్ విపక్షాల మధ్య విమర్శలు- ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు వైసీపీని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నేతలు ధాటిగా విమర్శించేవారు. ఇప్పుడు ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల చేరిపోయారు. పీసీసీ చీఫ్ పదవీ చేపట్టిన వెంటనే జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇచ్చాపురం పర్యటనలో వైసీపీ, వైవీ సుబ్బారెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. షర్మిలకు ఇక్కడి అభివృద్ధి ఏం తెలుసు అని ఆయన ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలపై ఈ రోజు షర్మిల స్పందించారు. 'మీరు చేసిన అభివృద్ధి చూపించండి. డెవలప్ మెంట్ చూడటానికి సిద్ధంనా ఉన్నా. డేట్, టైం మీరు చెబుతారా..? నన్ను చెప్పమన్నా చెబుతా. ఆ డిబేట్‌కు మేధావులను పిలుద్దాం. నాతో పాటు మీడియా వస్తుంది. ప్రతిపక్షాలు వస్తాయి. గత నాలుగున్నరేళ్లలో మీరు చేసిన అభివృద్ధిని మా అందరికీ చూపించండి. మీరు అభివృద్ధి చేసింది ఎక్కడ ? మీరు చెప్పిన రాజధాని ఎక్కడా? పోలవరం ప్రాజెక్ట్ ఎక్కడా? మీ అభివృద్ధి ఆంధప్రదేశ్ ప్రజలు చూడాలని అనుకుంటున్నారు. మీ సవాల్‌ను స్వీకరిస్తున్నా అని' వైఎస్ షర్మిల ఓపెన్ ఛాలెంజ్ చేశారు. షర్మిల ఛాలెంజ్‌పై వైవీ సుబ్బారెడ్డి స్పందించాల్సి ఉంది. షర్మిల తన సోదరుడు ఏపీ సీఎం జగన్‌ను ఇటీవల జగన్ రెడ్డి అని పిలిచారు. అలా పిలవడం వైవీరెడ్డికి నచ్చలేదట.. ఇక నుంచి 'జగన్ అన్న గారు' అని పిలుస్తా అని ప్రకటించారు. జగన్‌ను అలా పిలవడానికి తనకేం అభ్యంతరం లేదని షర్మిల సెటైర్లు వేశారు.



# వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేనందునే టీడీపీలో చేరాను

- కార్పొరేటర్ కైపా పద్మలతా రెడ్డి
- టీజీ భరత్ సమక్షంలో తన అనుచరులను టీడీపీలో చేర్పించిన కార్పొరేటర్

**కర్నూలు, జనవరి 23(శ్రీచక్ర) :**

ఈ ప్రభుత్వంలో అభివృద్ధి జరగడం లేదని గ్రహించి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కర్నూలు నగరంలోని 17వ వార్డు కార్పోరేటర్ కైపా పద్మలతా రెడ్డి చెప్పారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఇటీవల ఆమె వైసీపీని వీడి టిడిపిలో చేరారు. మంగళవారం నగరంలోని మౌర్య ఇన్‌లో తన అనుచరులను ఆమె తెలుగుదేశం పార్టీలో చేర్పించారు. టి.జి భరత్ వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పద్మలతా రెడ్డి మాట్లాడుతూ రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలోనైనా కర్నూలు అభివృద్ధిలో పాలుపంచుకుందామన్న ఉద్దేశంతో ఎంతో ధైర్యం చేసి వైసీపీని వీడి టిడిపిలో చేరినట్లు స్పష్టం చేశారు. వైసీపీలోని నాయకులు కర్నూలు అభివృద్ధిని పక్కన పెట్టి.. వాళ్ల సొంత పనులు చేసుకుంటున్నారని చెప్పారు. ఎంతో ఒత్తిడిని తట్టుకొని వైసీపీని వీడి.. టిడిపిలోకి వచ్చానన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు చిన్న చిన్న పథకాలు అందించి.. ధరలు మాత్రం పెంచేసి ప్రజలపై భారం మోపారని ఆమె అన్నారు. కర్నూల్లో టి.జి భరత్ ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన విషయం అందరికీ తెలుసన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టి.జి భరత్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. టిడిపి హయాంలో కర్నూల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణం చేయడంతో పాటు, పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటుచేశామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక కర్నూల్లో అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో దుర్గ, లత, నరసింహ, రమణ, మధు, రాయల్ మధు, కైపా రామక్రిష్ణా రెడ్డి, రామక్రిష్ణ, ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు కె.వి సుబ్బారెడ్డి, బాజ్జీ, విజయకుమార్, వినోద్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు 1వ వార్డుకు చెందిన భారతి, సంధ్య కుటుంబాలు వైసీపీని వీడి.. టిడిపి నాయకురాలు మారుతీ శర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.



# సమస్యలను సభ దృష్టికి తీసుకొని రండి





- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వెల్లడి

**పెద్దకడబూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**

ప్రజాప్రతినిధులు మీ మీ గ్రామాల సమస్యలను సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకొని రావాలని ఎంపీపీ శ్రీవిద్య కోరారు. మంగళవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన బసలదొడ్డి ఎంపీటీసీ అంజినయ్య మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ శ్రీవిద్య మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేటట్లు చూడాలని ఎంపీడీఓ ప్రభాకర్ ను ఆదేశించారు. సర్పంచులు గానీ, ఎంపీటీసీలు గానీ తమ గ్రామానికి చెందిన సమస్యలను సభ దృష్టికి తెస్తేనే పరిష్కారం అవుతాయని సూచించారు. కావున వచ్చే సమావేశానికి సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మండలంలో 70 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు స్మార్ట్ టీవీలను పంపిణీ చేసినట్లు, అలాగే విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రాథమిక పాఠశాలలకు కూడా స్మార్ట్ టీవీల ద్వారా విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని మండల విద్యాధికారి రామ్మూర్తి సభ దృష్టికి తెచ్చారు. మండలంలో 492 పశువులకు పాడి రైతులు పశువుల బీమా చేయించుకోవడం జరిగిందని పశు వైద్యాధికారి సభకు వివరించారు. అలాగే పశు కిసాన్ క్రెడిట్ కార్డు కింద రైతులకు రుణాలు అందజేస్తామని తెలిపారు. సభ మధ్యలో కల్పించుకున్న మాజీ ఎంపీపీ, హనుమాపురం ఎంపీటీసీ నరవ శశిరేఖ ప్రజాప్రతినిధులు మాత్రమే సమావేశానికి రావాలని, ఇతరులను సభలోకి అనుమతించరాదని ఎంపీడీఓ ప్రభాకర్ ను నిలదీశారు. దీంతో కొద్దిసేపు సమావేశంలో గందరగోళం నెలకొంది. హనుమాపురం సర్పంచ్ పూజారి ఇందిర భర్త సమావేశంలో నుండి బయటకు వెళ్లడంతో పరిస్థితి సర్దుమనిగింది. అలాగే చిన్నతుంబళం గ్రామంలో తాగునీటి పైపులైన్లను పగులగొట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ ముత్తమ్మ సభను కోరారు. మండలంలో 431 గృహాలు పూర్తయినట్లు వీటి నిర్మాణం కోసం 8.64 కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యడం జరిగిందని, మరో 709 గృహాల నిర్మాణం కోసం నివేదికలు పంపడం జరిగిందని హౌసింగ్ ఏఈ వేణుగోపాల్ తెలిపారు. మార్చి మొదటి వారంలో తాగునీటి కోసం ఎల్లెల్సీ కాలువకు నీరు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జేఈ రంగస్వామి సభకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జాము రాజేశ్వరి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు ముత్తమ్మ, ఇర్ఫాన్ దేశాయ్, వ్యవసాయ అధికారి వరప్రసాద్, వైద్యాధికారి రవీంద్ర కుమార్, సీహెచ్ఓ కృష్ణ మోహన్, ఏఈలు మల్లయ్య, వేణు గోపాల్, సాయికుమార్, సుబ్బారెడ్డి, ఆర్ఐ మహేష్, సర్పంచులు రామాంజనేయులు, నాగరాజు, పల్లవి, ఇస్మాయిల్, హనుమంతు, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, మల్లేష్, కుదే లక్ష్మీ, బడెమ్మ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక పోరాటం

- అంగన్వాడీలకు అభినందనలు
- రాచరిక పాలన సాగిస్తున్న జగన్

**కడప సిటీ, జనవరి 23 (శ్రీచక్ర) :**

కడప పట్టణంలో మంగళవారం ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల నాయకులు గాలి చంద్ర, రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సారీరాత్మక పోరాటం నడిపిన అంగనవాడి వర్కర్లకు అభినందనలు తెలిపారు. అంగన్వాడీల ఉసురు ఊరికే పోతు అన్నారు. 42 రోజులుగా గతంలో ఎన్నడూ లేని విధంగా శాంతియుతంగా, మొక్కవోని ధైర్యంతో పోరాడి పాక్షిక విజయం సాధించిన అంగన్వాడీలను, అడుగడుగునా ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేస్తూ, రాచరిక పాలనకు పరాకాష్టగా మారిన జగన్మోహన్ రెడ్డి పాలనకు 2024 ఎన్నికలు స్వస్తి చెప్పనున్నాయి. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల నాయకులు గాలి చంద్ర, రామ్మోహన్ రెడ్డి, సత్తార్, డాక్టర్ శ్రీనివాసులు, అవ్వారు మల్లికార్జున, గురప్ప, బాబు బాయ్, కృష్ణ, సుబ్రహ్మణ్యం, ఎం వి సుబ్బారెడ్డి, జి వేణుగోపాల్, బాదుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి రాగానే పక్క రాష్ట్రాల కంటే అధికంగా జీతభత్యాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పిస్తానని నమ్మబలికి అధికారాన్ని చేపట్టి ఐదు సంవత్సరాలైనా అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. గత 42 రోజులుగా జీతాలు పెంచాలని, అర్హతలు ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని,గ్రాడ్యుటీ, పెన్షన్, మొదలగు డిమాండ్లతో అంగన్వాడీల సమ్మె చేస్తుంటే, సమ్మెను భగ్నం చేసేందుకు జగన్ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి, సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీల పై ఉసిగొలిపి, సిడిపిఓలు, సూపర్వైజర్ల ద్వారా బెదిరింపులకు దిగినా వెనుతిరగకుండా ఉద్యమించాలన్నారు. కనీస వేతన చట్టాలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేయని జగన్ సర్కార్ శక్తికి మించి పని భారాన్ని పెంచి, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఫేషియల్ అటెండెన్స్ అమలు చేయడమే కాకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం విచారకరమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో 1,6000 మంది అంగన్వాడీలు పనిచేస్తుంటే వారిలో 80,000 మందికి టర్మినేషన్ ఆర్డర్స్ జారీ జెసి, కొత్త నియామకాలకు నోటిఫికేషన్లు, విధులుకు హాజరయ్యే వారికి ప్రమోషన్లు వంటి దుశ్చర్యలకు పాల్పడిన రాచరికపు ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రకి ఎక్కడ ఉన్నారని వారు విమర్శించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్కు పడుతుందని తన రాజకీయ సమాధికి తానే అంగన్వాడీల ద్వారా పేర్చుకున్నారని అన్నారు. డిమాండ్స్ లో కొన్నిటిని సాధించుకొని పాక్షిక విజయం పొందిన అంగన్వాడీల పోరాటాన్ని ఈ సందర్భంగా అభినందిస్తూ, జగన్ నిరంకుశత్వంపై ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అంగన్వాడీల పోరాటం అన్ని వర్గాలకు ప్రేరణగా నిలుస్తుందని వారన్నారు. సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్, పల్లవోలు రమణ, డిహెచ్పిఎస్ మునయ్య, నాగేశ్వరరావు, రైతు సంఘం పి భాస్కర్, దస్తగిరి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యానాదయ్య, చెన్నారెడ్డి, ఏఐవైఎఫ్ సంజీవ్, ఏఐఎస్ఎఫ్ శివశంకర్, చంద్ర, తేజ, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లకు మైదానం పరిశీలించిన అధికారులు



**కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర) :**

మంగళవారం ఉదయం స్థానిక కర్నూలు పోలీస్ పరేడ్ మైదానం సందర్శించి గణతంత్ర దినోత్సవ వేడుకల కు చేయవలసిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. శుక్రవారం జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపించడానికి తీసుకోవలసిన చర్యలు, చేయవలసిన ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులు ఈ ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను పరిశీలించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డిఓ హరి ప్రసాద్ రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. నాగరాజు, డిప్యూటీ ఇంజనీర్ రవిచంద్ర, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష, సమాచార శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దివాకర్ రావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రామమహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కర్నూలులో ఉన్న ముస్లీంలందరూ టీడీపీకి మద్దతిస్తున్నారు

- టీడీపీ ప్రభుత్వం రాగానే ముస్లీంల సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామన్న టి.జి భరత్



**కర్నూలు, జనవరి 23(శ్రీచక్ర):**

కర్నూల్లో ఉన్న ముస్లీం సోదర సోదరీమణులందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 6వ వార్డు గరీబ్ నగర్లో ఇంతియాజ్, ఖరీముల్లా, నూర్‌లు వారి అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఇప్పుడున్న నాయకులు ముస్లీంలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప ముస్లీంలకు మేలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వంలో రంజాన్ తోఫా ఇవ్వడం లేదని, దుల్హన్ పథకం కింద ఇస్తామన్న రూ. 1 లక్ష రూపాయలకి కొత్త నిబంధలు పెట్టి కోతలు పెట్టారన్నారు. కర్నూల్లో మతం పేరు చెప్పి గెలిచిన నాయకులు ముస్లీంల కోసం చేసింది ఏమీ లేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లీంల సంక్షేమం కోసం ఉన్న పథకాలన్నింటినీ మళ్లీ అమలు చేస్తామని భరత్ హామీ ఇచ్చారు. కర్నూల్లో గౌండా పనులు, సెంట్రింగ్ పనులు, వెల్డింగ్ పనులు చేసుకునే ముస్లీం మైనార్టీలకు పనులు కల్పించేందుకు తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం వస్తే ఉచిత ఇసుక విధానం తీసుకొస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని భరత్ కోరారు. అనంతరం పార్టీలో చేరిన ఇంతియాజ్, ఖరీముల్లా, నూర్‌లు మాట్లాడుతూ కులం, మతం పేరు చెప్పి ఓట్లు అడిగే వారిని నమ్మొద్దని తెలిపారు. ప్రజలకు మంచి చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్న టి.జి భరత్‌ను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేను చేసుకుందామని చెప్పారు. ఆ తర్వాత ముస్లీంలందరికీ ఎలాంటి మంచి పనులు కావాలన్నా ఆయనతో చేయించుకుందామని యువకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇబ్రహీం, షాకీర్, ఫయాజ్, జాకీర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన మైనర్లు

- స్పెషల్ డ్రైవ్ చేపట్టిన కర్నూల్ పోలీసులు



**కర్నూలు, జనవరి 23(శ్రీచక్ర):**

కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూల్ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూల్ 2 వ పట్టణ సీఐ ఇంత్యాజ్ భాష ఆధ్వర్యంలో 2 వ పట్టణ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలపై మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మౌర్య ఇన్ సెంటర్లో మోటారు వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 10 మంది మైనర్లను పట్టుకోవడం జరిగింది. ఈ స్పెషల్ రే నందు ఆర్టిఓ అధికారులైన ఎంబీఐ పాల్గొనడం జరిగింది. సదరుబండ్లకు రూ.15 వేలు జరిమానా విధించడమైనది.

# 19 కోట్ల 40 లక్షలతో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి23 (శ్రీచక్ర) :**



అక్క చెల్లెమ్మల మోములో ఆనందమే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మున్సిపాలిటీలో గల డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు దాదాపు 19 కోట్ల 40 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను దాదాపు అమలు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళల రుణ మాఫీ చేస్తానని నాడు మాట ఇచ్చిన జగన్ నేడు నాలుగో విడత మాఫీ చేసి, ఎన్నికల ముందు మాట నిలుపుకున్నాడన్నారు. ఇతర పార్టీల నాయకులలా మాట ఇచ్చి ఎన్నికల సమయంలో కాకుండా ప్రతి సంవత్సరం ఆ హామీ నెరవేర్చి ప్రజల మోములో ఆనందం చూస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ శ్రీ కాకర్ల నాగ శేషారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, కెజీయా, మున్సిపల్ కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాల్లు, నాయకులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**కడప సిటీ, జనవరి 23 (శ్రీచక్ర) :**

మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చార్లెస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అలుపెరగక కృషిచేసిన స్ఫూర్తి ప్రదాతగా, పోరుబాటలో పయనించిన రూపశిల్పి అన్నారు.ఆయన మనదేశానికి ప్రత్యేక సైన్యం ఉండాలని, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి, భారత జాతీయ సైన్యం ఏర్పాటు చేసి, భారత జాతీయ సైన్యాధినేతగా స్వాతంత్ర్య పోరాటం చేశారన్నారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించి, పోరాట నాయకుడిగా, రాజకీయ వేత్తగా, జాతీయ వాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా నిర్విరామంగా కృషి చేశారన్నారు, యువతకు దిశా నిర్దేశం, మార్గం గొప్ప మార్పుకునిదర్శనం, దేశ భవితకు మార్గదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా సెక్రెటరీ పి నాగరాణి, బీసీ చైర్మన్ కుల్లయప్ప, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ , హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ప్రసన్న, డబ్బు చంద్ర, రఫీక్, అఖిల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



**కడప సిటీ, జనవరి 23 (శ్రీచక్ర) :**

కడప జిల్లాలోని గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు నెలలు తరబడి జీతాలు చెల్లించటలేదని స్వచ్ఛభారత్ కార్మికుల ఏఐటియుసి గౌరవాధ్యక్షులు కేసి బాదుల్లా అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సినటువంటి వేతనాలను,కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లించాలని డిపిఓ ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న చిన్న పంచాయతీలు,కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం స్వాహా చేస్తుంది ఈ విషయమై, స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ (ఏఐటియుసి) గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా, యూనియన్ నాయకులు ఆనందరావు, కల్యాణ్‌లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తన ఖాతాలకు మళ్లించుకోవడంతో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిధులు అందుబాటులో వున్న పంచాయతీల్లో కొంతమేర వేతన బకాయిలు చెల్లించినప్పటికీ అత్యధిక పంచాయతీల్లో ఆరు నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జగనన్న స్వచ్ సంకల్పం పథకం కింద గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న 'క్లాప్ మిత్ర'ల పరిస్థితి దయనీయంగా మారిందిన్నారు. వేతన బకాయిల చెల్లింపు కోసం ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించడంలేదని జిల్లాలో కొన్ని మండలాల్లో నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో క్లాప్ మిత్రలు పారిశుధ్య పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని, కొందరు కార్మికులు ఇప్పటికే ప్రత్యామ్నాయ పనులను వెతుక్కుంటున్నారనిఆయన తెలిపారు.

## గురువారం అమ్మవారి శాలలో కన్యక పూజ, హెూమం

**ప్రొద్దుటూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**



పుష్య శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో కన్యకా పూజ నిర్వహిస్తున్నామని వాసవీ మాత దీక్షా బృందం సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక అమ్మవారి శాలలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వాసవీ మాత దీక్షా 2007 నుండి చేపడుతున్నామని తెలిపారు. 17 వ సంవత్సరానికి చేరుకున్న నేపథ్యంలో గురువారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో మహా గణపతి నవగ్రహ చండీ హెూమం, పూర్ణాహుతి, 102 మంది కన్యకలతో కన్యక పూజ నిర్వహిస్తున్నామని, ఉత్సవ మూర్తికి విశేష అలంకరణ నిర్వహిస్తున్నామని వివరించారు. తమ బృందం ఫిబ్రవరి 8వ తేదీ యజ్ఞ ముడితో పెనుగొండ కు బయలుదేరి వెళ్లి 11వ తేదీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా జరిగే హెూమం లో పాల్గొని గుండ ప్రవేశం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ దీక్షా బృందం సభ్యులు మహేష్, రమాకాంత రావు, నరసింహ రావు, శేషు, సుబ్బరాయుడు, సుబ్రహ్మణ్యం, సుష్మా, నళిని, భాగ్యలక్ష్మి, లావణ్య, జయప్రభ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ప్రొద్దుటూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ప్రొద్దుటూరు లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో స్థానిక నెహ్రూరోడ్డులోని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి యువగళం సారధి నారాలోకేష్ బాబు జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నవయువ నాయకుడు నారాలోకేష్ బాబు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని దేవుడు ఆయురారోగ్యాలతో సంతోషంగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గురివిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పాములేటి, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అన్నా క్యాంటీన్‌లో స్థానిక కొర్రపాడు రోడ్డులోని అన్న క్యాంటీన్ లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి

● గడప గడపకు మన ప్రభుత్వంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా



**కడప అర్బన్, జనవరి 23 (శ్రీచక్ర) :**

ప్రజల అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా...40 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. బలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మరియపురం పరిధిలోని చౌటపల్లి రోడ్డు సూర్యా కాంప్లెక్స్ సమీపంలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత సూర్యా కాంప్లెక్స్ వద్ద నుండి ప్రారంభించారు. 149 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 40 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 40 వ డివిజన్ కార్పొటర్ ఆర్ బాలస్వామి రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, ఇతర కార్పొరేటర్లు శ్రీరాంజన్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, ఐస్ క్రీం రవి, త్యాగరాజు, యువ నాయకులు ఉమైర్ నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సంపత్, మహిళా నాయకురాల్లు టివి సుబ్బమ్మ, నారాయణమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ స్పూర్తితో విద్యార్థులు ముందుకు వెళ్లాలి

● జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలను రాణించాలని జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక కృష్ణాలయ కమిటీ హాల్ లో అంతర్జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ క్రీడకు ఎంపికైన కడప జిల్లాకు చెందిన దేరంగుల దేవేంద్రను కడప జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్ల రాజగోపాల్ యాదవ్ అభినందనలు తెలియజేస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అసోసియేషన్ లో ఉన్న అభ్యర్థులందరూ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ పేరు పెట్టుకోవడం హర్షించదగ్గ విషయం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చాలా ధైర్యవంతుడని నిజాయితీపరుడని అన్నారు నిజాయితీపరులు కూడా దేశ బహిష్కరణ చేశారని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. ప్రతి విద్యార్థి ధైర్యంగా చదవాలని నేతాజీని స్పూర్తి తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకెళ్లాలన్నారు. తాను కూడా పేద విద్యార్థులకు కొంతమందికి 450 నుంచి 500 పైబడి మార్కులు వచ్చిన వారిని ఇంటర్మీడియట్ చదువుల కోసం డబ్బు వెచ్చిస్తున్నానన్నారు. కులమతాలకు అతీతంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు చేయూతనిస్తున్నానన్నారు. మెడిసిన్ బీటెక్ చదివే విద్యార్థులకు కూడా సంవత్సరానికి 15000 వంతున అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ అనిల్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు శివారెడ్డి అభినందనలు తెలిపారు.

## జీవన జ్యోతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ర్యాలీ

**ప్రొద్దుటూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**



నేడు నవ సమాజ నిర్మాణం కోసం ఓ యువత మేలుకో పేరుతో జీవన జ్యోతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమరనాథరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక విజయనగరం వీధిలోని జీవన జ్యోతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ముందుగా జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి మాట్లాడుతూ ఓ యువత మేలుకో పేరుతో తాము నిర్వహించే ఈ ర్యాలీలో యువత చెడు వ్యసనాలు, జూదం బారిన పడకుండా కాపాడుకునే విధానంలో తల్లిదండ్రుల పాత్ర, విద్యావిధానంలో స్కూళ్లు, కాలేజీ ల పాత్ర గురించి వివరిస్తామన్నారు. యువతతో పాటు తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరస్పాండెంట్ అమరనాథరెడ్డి మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం నేడు ప్రొద్దుటూరు వన్ టౌన్ సర్కిల్ నుండి విజయకుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగుతుందని వివరించారు. తమ విద్యాసంస్థలను 2002లో ప్రారంభించామని, 150 మందితో ప్రారంభమై నేడు 10,000 మందికి చేరుకుందని తమ విద్యార్థులలో చాలా మంది ఉన్నత స్థాయిలో వున్నారని, మరి కొందరు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. యువత వ్యసనాలు, అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల జాగ్రత్తలు తెలిపేందుకే ర్యాలీ అని వివరించారు. సినిమాల ప్రభావం, శారీరక ఆటలు కాకుండా సెల్ ఫోన్ లో ఆటలు ఆడటం వలన ఇబ్బందులు వివరిస్తామన్నారు. ప్రొద్దుటూరు తో ప్రారంభమయ్యే ఈ ర్యాలీ రాష్ట్రం, దేశ వ్యాప్తంగా చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్లకు ఫ్రూట్స్ బ్రెడ్లు పంపిణీ

- లోకేష్ పేరుపై సుబ్బక్క పల్లి రామాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- ఘనంగా లోకేష్ బాబు 41వ జన్మదిన వేడుకలు

**కనిగిరి, జనవరి 23 (శ్రీచక్ర) :**

నారా వారి వంశధారకుడు నందమూరి అల్లుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఇవ్వగలం నవ శకం అధినేత నారా లోకేష్ గారి 41వ జన్మదిన వేడుకలను టిఎన్ఎస్ వి మాజీ జిల్లా కార్యదర్శి పోకనాయుడు బాబు ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక అశ్విని హాస్పిటల్ లో పలువురు పేషెంట్లకు డాక్టర్ గద్దె ఏడుకొండలతో కలిసి ఫ్రూట్స్, బ్రెడ్లు, స్వీట్స్. లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతి సంవత్సరం ఆయన పేరుపై పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. యువనేత లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్నిగా జరుపుకోవాలని కోరుకుంటూ సుబ్బక్క పల్లి గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండులో నిర్భాగ్యులు అయినా పలువురు వృద్ధులకు దుప్పట్లు అందజేయడం జరిగింది.



# శ్రీరామస్వరనతో అన్నదానం



**కడప అర్బన్, జనవరి 23 (శ్రీచక్ర) :**

18వ డివిజన్ అగ్రికల్చర్ లేబర్ కాలనీ నందు మాజీ కడప జిల్లా జనసేన సేవాదళ్ కోఆర్డినేటర్ పంద్రా రంజిత్ కుమార్, 18వ డివిజన్ ఏ, ఎల్, కాలనీ టిడిపి నాయకులు బుక్కే తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి భారీ అన్న సమర్పణ కార్య క్రమం నిర్వహించారు. దుర్గా సంస్థల అధినేత ఎస్. దుర్గాప్రసాద్, రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారీగా జరిగిన ఈ అన్న సమర్పణ కార్యక్రమంలో కాలనీలోని ప్రజానీకం మొత్తం పాల్గొని స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు రమేష్, జనసేన పార్టీ నాయకులు అబ్బన్న గారి రాజగోపాల్, వీరబ్రహ్మం నాయక్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, కొట్టే శ్రీహరి, గుగ్గిళ్ళ నాగార్జున, గోపికృష్ణ, వంశీకృష్ణ, సుధాకర్, మల్లికార్జున, సంజీవ్ నాయక్, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయ శాఖలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

- "బహుజన పోరాట సమితి" వ్యవస్థాపక అధ్యక్షులు వంగేపురపు కార్తీక్ రాజు

**ఒంగోలు, జనవరి 23 (శ్రీచక్ర) :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి, ఇంతవరకు ప్రభుత్వ గ్రంథాలయాలలో ,ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో దాదాపుగా 68 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రంథాలయాలలో సరిపడే సిబ్బంది ,లేక గ్రంథ పాలకుడు ఒక్కరు మాత్రమే దాదాపుగా మూడు శాఖ గ్రంథాలయాలను, పర్యవేక్షణ చేయాల్సి ఉంది. కనుక వెంటనే ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తక పఠనం, ఊహ శక్తిని, సృజనాత్మకలు ,పెంపొందించే విధంగా చూడాలి. మరియు పుస్తకాలు మనకు సామాజిక మాధ్యమాల వ్యసనాన్ని తగ్గించుకోవటానికి పుస్తకాలే విరుగుడు ,కనుక రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో ఖాళీ లేకుండా సిబ్బందిని నియమించి ,విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, బహుజన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వంగేపురపు కార్తీక్ రాజు డిమాండ్ చేసినారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండ్లూరి రాజేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లాల కిరణ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ 144వ జయంతి



**ఒంగోలు టౌన్, జనవరి 23 (శ్రీచక్ర) :**

జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ 144వ జయంతి కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి కార్యదర్శి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. వీరు ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్) అధిపతి. నేతాజీ జయంతి అధికారిక పేరు పరాక్రమ్ దివస్ గా జరుపుకొంటారు. 1879లో జనవరి 23న ఒడిశాలోని కటక్‌లో జానకీ నాథ్, ప్రభావతీ బోస్‌లకు సుభాష్ చంద్రబోస్ జన్మించారు. చిన్నతనం నుంచి విద్యలో రాణించారు. రామకృష్ణ పరమహంసం, స్వామి వివేకానందుడి మార్గంలో పయనించి సన్యాసం తీసుకోడానికి నిర్ణయించుకున్నారు. జాతీయ కాంగ్రెస్‌లో చేరి దేశ స్వాతంత్ర పోరాటంలో పాలు పంచుకున్నారని నేతాజీ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, జి.శాంసన్, కె.కృష్ణవేణి, యస్.అనిల్ బాబు, యం. శివకుమారి, వై. మృదుల్ కుమార్, స్మైలీ మరియు పాఠకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

**దెందులూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**



విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఏకైక ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల సంక్షేమం క్రీడల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె నతానియేల్ అన్నారు. మంగళవారం గోపన్నపాలెంలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాల లో చదువుతున్న జి గంగాభవాని, భార్గవి, డి భవానిలు జాతియ స్థాయిలో జరిగే ఇంటర్ యూనివర్సిటీల క్రీడా పోటీలకు ఎంపికైనా సందర్భంగా వారి ని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియేల్ అభినందించారు. ఫిబ్రవరి 10 ,11వ తేదీల్లో స్వామి వివేకానంద యూనివర్సిటీ మహారాష్ట్ర జరిగే జాతి స్థాయి పోటీల్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరపున పాల్గొంటారని ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియేల్ తెలిపారు. ఈ విద్యార్థుల ముగ్గురు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కూడా సాధించారని ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

# నటరాజ సరస్వతి పురస్కారం పొందిన జ్ఞానశ్రీ



**ఒంగోలు టౌన్, జనవరి 23 (శ్రీచక్ర) :**

జ్ఞానశ్రీకి నటరాజ్ సరస్వతి అవార్డు ప్రదానోత్సవం జరిగింది. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలులోని శర్మ కళాశాలలో జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనంలో కూచిపూడి నాట్యంలో విశేష ప్రతిభ చూపిన ఒంగోలుకు చెందిన ఆళ్ల హరికృష్ణ సుప్రియ దంపతుల కుమార్తె చిన్నారి జ్ఞాన శ్రీకి నటరాజ్. సరస్వతి పురస్కారాలు అందజేశారు. శివ సాయి నాట్యాలయం నిర్వాహకురాలు కొప్పోలు పావని చైతన్య ద్వారా శిక్షణ పొందిన జ్ఞాన శ్రీని అభివృద్ధిస్తూ పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. కళలు సమాజాన్ని చైతన్యపరిచే దివిటీలన్నారు. చిన్నారి జ్ఞాన శ్రీ కూచిపూడి నృత్యం ద్వారా మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా జ్ఞాన శ్రీ నృత్యం చేసిందని అభినందించారు. ఈ అభినందన కార్యక్రమం లో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ. రచయిత డాక్టర్ మొగిలిదేవ. సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు. సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు దన్నారపు మస్తాన్రావు. కర్నూల్ రోడ్డు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు చేరెడ్డి లక్ష్మణ కుమార్ రెడ్డి. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి.దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కోడికత్తికేసులో సీఎం జగన్ సాక్ష్యంచెప్పాలి

- డిప్యూటీ తహసీల్దార్‌కు దళిత సంఘాల వినతి



**ఒంగోలు, జనవరి 23 (శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న కోడికత్తి కేసులో రాజమహేంద్రవరంకేంద్రకారాగరంలో దళితుడైన కత్తి శీను నాలుగు సంవత్సరాలు నుండి జైల్లో మగ్గుతున్న కత్తి శీను కేసులో వైయస్ జగన్మోహన్ రెడ్డి కోర్టు కొచ్చి సాక్ష్యంచెప్పాలి డిమాండ్ చేస్తూ రాష్ట్రదళిత సేన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఆకుల. రవిశంకర్‌కు వినతిపత్రము ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర దళితసేన దర్శినియోజకవర్గ ప్రధానకార్యదర్శి మోషే మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుండి అధికార చేపట్టి దళితులైన ప్రభుత్వం కత్తి శ్రీను కేసువిచారణపై గౌరవ ముఖ్యమంత్రి వర్యులువైయస్ జగన్మోహన్ రెడ్డి విచారణ జరిపించి న్యాయంచేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తావని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ సమావేశంలో రాష్ట్రదళిత సేన, నాయకులు రాచపూడి.మోషే బీసీ సంక్షేమ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి అన్నవరం వెంకటేశ్వరావు,డివిఆర్పి నియోజకవర్గ నాయకులు శ్రీమతి కావూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత, సాహిత్యం, సంగీతం మానవుని జీవన తత్వానికి మార్గదర్శకాలు

- పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా
- భీమవరంలో ఘనంగా కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా 79వ వర్ధంతి సభ
- విశ్వర్షి డాక్టర్ వాసిలి వసంతకుమార్ కు ఉమర్ ఆలీషా కవి పురస్కారం అందజేత

**భీమవరం, జనవరి 23 (శ్రీచక్ర) :**

ఆధ్యాత్మికత, సాహిత్యం, సంగీతం మాన వుని జీవన తత్వానికి మార్గదర్శకాలని పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యా త్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం త్యాగరాజ భవనం నందు మంగళవారం నిర్వహించిన దివంగత 6వ పీఠాధిపతి కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా 79వ వర్ధంతి సభకు ఆలీషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్య జీవితంలో అనేక వత్తిడులతో జీవన పయనాన్ని కొనసాగిస్తున్న మాన వుడు ఆధ్యాత్మికత, సాహిత్యం, సంగీతం పట్ల జ్ఞానాన్ని పెంపొందించుకుని తన జీవన విధానంలో ఆచరిస్తే మానసిక వత్తిడి తగ్గి ప్రశాంత జీవనం పొందుతాడని తెలిపారు.చిన్నతనంలోనే సాహితీ సేవను ప్రారం భించిన మహనీయుడు కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా అని పేర్కొన్నారు. 18వ శతాబ్దంలో సమాజంలో స్త్రీల వెనకబాటు తనాన్ని గుర్తించి స్త్రీ జనోద్ధరణకు పాటు పడిన మహనీయుడు ఉమర్ ఆలీషా అని అన్నారు. సమాజాన్ని అధ్యయనం చేసిన ఆయన సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధుడిగా, కవి, రచయితగా మహిళాభ్యుదయానికి, హరిజనోద్ధరణకు నిరంతరం కృషి చేసారని వెల్లడించారు. ఉమర్ ఆలీషా సాహితీ సమితి ద్వారా అందిస్తున్న, ఉమర్ ఆలీషా కవి పురస్కా రానికి విశ్వర్షి, సాహితీవేత్త డాక్టర్ వాసిలి వసంతకుమార్ ను ఎంపికచేయడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఉమర్ ఆలీషా సాహితీ సమితి ద్వారా భీమవరంలో 31 సంవత్సరాలుగా విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహితీ సేవ చేస్తున్న సమితి సభ్యులను పీఠాధిపతి అభినందించారు. పురస్కార గ్రహీత వాసిలి వసంత కుమార్ మాట్లాడుతూ బహు కావ్య కర్త, నాటక రచయిత, షష్ట పీఠాధిపతి బ్రహ్మర్షి ఉమర్ ఆలీషా రచించిన సూఫీ వేదాంత దర్శము అలాగే సప్తమ పీఠాధిపతి హుస్సేన్ షా రచించిన "షా తత్వం" గ్రంథాలు ఈ పీఠం యొక్క ఔన్నత్యాన్ని తెలిపరుస్థాయని అన్నారు. డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ పురస్కా రానికి తనను ఎంపిక చేయడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. సాహిత్య పరంగా, వ్యక్తిత్వ వికాస పరంగా ఆధ్యాత్మికంగా, యోగికంగా తాను అనేక రచనలు చేశానని వాటిలో "నేను" పేరుతో రచించిన యోగిక కావ్యం తాను ఈ పురస్కారం అందుకోవడానికి ప్రధమంగా నిలిచిందని అన్నారు. ఆధ్యాత్మిక తత్వ ప్రభోదం, సామాజిక సేవలతో విశ్వమాన కళ్యాణానికి పాటు పడుతున్న ప్రస్తుత పీఠాధిపతి ఉమర్ ఆలీషా సేవలను కొనియాడారు. ప్రత్యేక ఆహ్వానితులు సాహితీవేత్త ప్రముఖ నవలా రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ సాహిత్యానికి కుల మతాలు లేవని, సమాజ హితాన్ని కోరేది సాహిత్యమని వెల్లడించిన విశిష్ట వ్యక్తి ఉమర్ ఆలీషా అని అన్నారు. జాతి, కుల, మతాలకు అతీతంగా ఉండేటువంటి సూఫీ తత్వాన్ని అందించిన మహోన్నతుడు ఆలీషా అని తెలిపారు. అనంతరం పీఠాధిపతి ఉమర్ అలీషా పురస్కార గ్రహీతకు స్మారక పురస్కా రాన్ని, 50,116 రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి దాయన సురేష్ చంద్రజీ, ఉపాధ్యక్షుడు త్సవటపల్లి మురళీకృష్ణ, కోశాధికారి వడ్డాది శ్రీ వెంకటేశ్వర శర్మ, వేగేశ్న సత్యవతి, వడ్డి విజయలక్ష్మి, త్సవటపల్లి సాయి వెంకన్నబాబు, టివివి కృష్ణమూర్తి వానపల్లి రమేష్, దండు కృష్ణంరాజు, దండు సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.






email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జలాశయాలు నిర్వీర్యం







**పరుపుల సత్య ప్రభ**

**ప్రత్తిపాడు, జనవరి 23 (శ్రీచక్ర) :**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జలా శయాలకు అతి గతి లేకుండా పోయిందని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో జలశయాలు టీడీపీ, జనసేన శ్రేణులు,రైతులతో కలిసి ఆమె పరిశీలించారు నియోజకవర్గం లో సుబ్బారెడ్డి, ఏలేరు జలాశయాలు పరిశీలించిన ఆమె స్థానిక రైతులతో సమావేశం అయ్యారు. రైతులు సాగు నీటి కష్టాలు, నీటి ఎద్దడి సమస్యలు సత్య ప్రభ కు విన్నవించుకొన్నారు. సమస్యలు విన్న సత్య ప్రభ రాజా అనంతరం మీడియా తో మాట్లాడారు వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గత అయిదేళ్లు గా స్థానిక జలశయాలు నిర్వహణ కు నోచుకోలేదు అన్నారు. మరమ్మత్తులు లేక అస్త వ్యస్తం గా ఉన్న కాలువలు,సాగునీటి పారుదల వ్యవస్థ లను వెంటనే బాగు చేయాలి అని ఆమె కోరారు.చంద్రబాబు సాగర్ నిర్మాణం చేపట్టి దశబ్దాలు అవుతున్నా కాలువలు నిర్మాణం చేపట్టక పోవడం దారుణం అన్నారు...కాలువలు నిర్మాణం వెంటనే చేపట్టాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు.నీరు ఇంకి పోవడం అనేది ఈ ప్రాజెక్ట్ భూగర్భంలో మరో సమస్య ఆ సమస్యను పరిష్కరించాలని ఆమె ప్రభుత్వంను కోరారు. ఏలేరు జలాశయం నీటిని నియోజకవర్గ రైతాంగం నకు అందివ్వాలి అన్నారు. ఏలేరు జలా శయం ను సుబ్బారెడ్డి సాగర్ కి అనుసంధానం చేయాలి అని డిమాండ్ చేసారు. ఏలేరు నుండి విశాఖపట్నం నీటిని పంపే చేసే కాలువ కి పెద్దిపాలెం, శంఖ వరం వద్ద తూములు ఏర్పాటు చేసి ప్రత్తిపాడు, శంఖ వరం,రౌతుల పూడి మండలాలకి సాగు నీరు అందివ్వాలి అని అన్నారు.చంద్రబాబు నాయుడు నిర్మించిన పురుషోత్తం పట్నం ఎత్తిపోతల పథకం ను వైస్సార్సీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు....తిరిగి వెంటనే ఎత్తిపోతల పథకం పునః ప్రారంభం చేయాలి అన్నారు.ఈ డిమాండ్స్ కూడిన వినతిపత్రం ను ఏలేశ్వరం తహసీల్దార్ కి స్థానిక టీడీపీ నాయకులు తో కలిసి అందజేశారు. కార్యక్రమం టీడీపీ, జనసేన శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## భీమవరంలో లోకేష్ జన్మదిన వేడుక



**భీమవరం, జనవరి 23 (శ్రీచక్ర) :**

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి జనసేన నాయకులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈసందర్భంగా పట్టణ టిడిపి జనసేన అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అతి చిన్న వయసులోనే వచ్చిన పదవులను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకున్నారని భారతదేశంలోనే ఏరాజకీయ నాయకుడు నిర్వహించలేని యువగళం పాదయాత్రను నిర్వహించి వైసీపీ అరాచక ప్రభుత్వ అవనీతిని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి నవశకానికి నాంది పలికారని తెలిపారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం నిర్వహించి తెలుగుదేశంపార్టీలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూ ఎమ్మెల్సీగా పంచాయితీరాజ్ గ్రామీణ మరియు ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లను నిర్మించి ఐటి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి అందరి హృదయాలలో నిలిచారని ప్రశంసించారు.జనసేన నాయకులు బండారు శ్రావణి టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ ఎద్దు యేసు పాదం గునుపూటి తిరుపాల్ చేల్లబోయిన సుబ్బారావు కటికల పల్లారావ్ పంతం వెంకటసతీష్ కొండ్రు శ్రీనివాస్ చెరకుపల్లి సంతోష్ కుమార్ మద్దుల రాము చల్లబోయిన గోవింద్ బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ పడమట సోమేశ్వరరావు దొంగ వెంకటేశ్వరరావు మల్లువలస రాము పాల శ్రీరామదాసు భూపతిరాజు బుజ్జిరాజు విజ్జురోతు రాఘవులు బొక్క శ్రీను పాల రామకృష్ణ పడమట నరసింహమూర్తి నల్లం గంగాధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీలోకి పెరుగుతున్న వలసలు

- **కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీలతో పాటు అనుచరులని టీడీపీలో ఆహ్వానించిన జ్యోతుల నెహ్రూ**



**కిర్లంపూడి, జనవరి 23 (శ్రీచక్ర) :**

కిర్లంపూడి మండలం లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి పార్టీలోకి భారీగా చేరికలు పెరుగు తున్నాయి.వీరవరం తోట రవి,తోట గాంధీల అడ్డా అన్నట్లు హాజరైన భారీ జన సందోహం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక నెల రోజుల కిందట ఆ పార్టీకి రాజీనామా చేసిన కాకినాడ జిల్లా కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,జడ్పీటీసీ తోట సత్యవతమ్మ, కుమారుడు గాంధీలు భారీ అనుచరగణంతో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ,జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వీరవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు.వీరికి జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామానికి విచ్చేసిన వీరికి పూలవర్షం కురిపిస్తూ పుర వీధుల్లో పలు చోట్ల మహిళలు హారతులు ఇచ్చి చల్లని దీవెనలు అందిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ,జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సీఎం జగన్ అనాలోచిత నిర్ణయాల వల్లే రాష్ట్రం అప్పులు పాలు అయ్యిందని విమర్శించారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకొని జతకట్టిన టీడీపీ,జనసేన కూటమిని గెలిపించాలని వారు కోరారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన అనంతరం తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి పంచాయతీ రాజ్ వ్యవస్థని నిర్వీర్యం చేయడంతో ప్రజాప్రతినిధులగా తామేమి అభివృద్ధి చేయలేకపోయామని,మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మెట్ట ప్రాంత టైగర్ జ్యోతుల నెహ్రూని నాలుగోసారి గెలిపించడానికి కంకణ బద్ధులై పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,చదరం చంటిబాబు,గుడాల రాంబాబు,తూము కుమార్,పట్టు చంటిబాబు,బొజ్జపు శ్రీనివాస్,గరగ గోవిందు,కాళ్ళ వెంకటేష్,మాదిరెడ్డి సూరిబాబు,కంటా శ్రీను,పోతుల మోహనరావు,మారిశెట్టి భద్రం, వీరంరెడ్డి కాశిబాబు,బస్వా వీరబాబు,నీలం శ్రీను,కొత్త కొండబాబు,పాఠం శెట్టి మురళీకృష్ణ,గొల్లపల్లి సూరిబాబు,జ్యోతుల రాంబాబు,సిద్ధు,నాగార్జున జగ్గంపేట నియోజకవర్గ టీడీపీ,జనసేన శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో వీరవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- **కోటిపల్లి శివాలయంలో లోకేష్ పేరున ప్రత్యేక పూజలు**
- **కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన వీర్రాజు చౌదరి**
- **గంగవరం, ద్రాక్షారామం, గొల్లపాలెంలో బారీఏత్తున అన్నదాన కార్యక్రమం**



**కాజులూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**

వైసిపి ప్రభుత్వ అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర నిర్వహించి యువత, మహిళలు, కర్షక, కార్మికులకు భరోసా కల్పిస్తూ, బడుగు బలహీన వర్గాలకు చేదోడుగా నిలిచి అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ 226 రోజులు, 3132 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలకు అండగా నిలబడడం జరిగిందని పలువురు సీనియర్ టిడిపి నేతలు అన్నారు. ఈమేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రదసారథి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గొల్లపాలెం,కోటిపల్లి, ద్రాక్షారామం, కె.గంగవరం ,తదితరులు ప్రాంతంల్లో సీనియర్ టీడీపీ నేత చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ నారా లోకేష్ బాబు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవడం జరిగిందని, పార్టీలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటు ముందుకు వెళ్తున్నారని, నేటితరం రాజకీయ నాయకులకు, యువతకు లోకేష్ పోరాట స్ఫూర్తి ఒక దిక్సూచిగా అని అన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ భావితరాల యువ నాయకుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని, లోకేష్ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో రాణిస్తు, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను శోధిస్తూ, కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించిన నారా లోకేశ అభినందనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా కోటిపల్లి గ్రామంలో శివాలయంలో లోకేష్ పేరుతో వీర్రాజు చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేయించారు.అనంతరం గంగవరం, ద్రాక్షారామం, తదితరప్రాంతాల్లో కేకు కట్ చేసి స్వీట్లు పంపీణిచేసారు అదేవిధంగా ఆయాచోట్ల పలావు పేకట్లు పంపిణీ చేశారు. గొల్లపాలెంలో ఈసందర్భంగా వీర్రాజు చౌదరి స్వగృహం నందు బారీఏత్తున అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు మేడిశెట్టి శేషారావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,చింతపల్లి అర్జున్, మురార్జీ ,సలాది సాయిబాబా, చొల్లంగి ఎదుర్లయ్య,అంగర కృష్ణ, ఎం.సుబ్బు, అత్తిలి వెంకటరమణ, చిన్నికృష్ణ, తాతబ్బాయి ,పలువురు టిడిపి కార్యకర్తలు అబిమానులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.



## అట్టహాసంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- **లోకేష్ పేరున దేవాలాయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు**
- **కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన సీనియర్ టిడిపి నేతలు**
- **ద్రాక్షారామం, బారీఏత్తున అన్నదాన కార్యక్రమం.**



**రామచంద్రపురం, జనవరి 23 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రదసారథి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ద్రాక్షారామంలో బోస్ బోమ్మ సెంటర్ నందు టిడిపి శ్రేణులు అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా సీనియర్ టీడీపీ నేతలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ నారా లోకేష్ బాబు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవడం జరిగిందని, పార్టీలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటు ముందుకు వెళ్తున్నారని, నేటితరం రాజకీయ నాయకులకు, యువతకు లోకేష్ పోరాట స్ఫూర్తి ఒక దిక్సూచిగా అని అన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ భావితరాల యువ నాయకుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని, లోకేష్ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో రాణిస్తు, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను శోధిస్తూ, కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించిన నారా లోకేశ అభినందనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా పలు దేవాలాయాల్లో లోకేష్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేయించారు.అనంతరం ద్రాక్షారామంలో బోస్ బోమ్మ సెంటర్ నందు కేకు కట్ చేసి స్వీట్లు పంపీణిచేసారు అదేవిధంగా ఆయాచోట్ల పలావు పేకట్లు పంపిణీ చేయగా ,ద్రాక్షారామం లో బారీఅన్నదానకార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ నేతలు చింతపల్లి వీరబద్ధ్రావు, కొమరిన వీర్రాజు, సూర్యనారాయణ,మేడిశెట్టి శేషారావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,కాదా వెంకట రమణ , చిక్కాల దొరబాబు, దేగల సతీష్, సంపత్,విజయ్ బంంగారాజు ,బొండా వెంకన్న,ఎంపిటిసి రాము ,ఎస్.శ్రీను ,చింతపల్లి అర్జున్,మేడిశెట్టి రవికుమార్, మురార్జీ ,సలాది సాయిబాబా, చొల్లంగి ఎదుర్లయ్య,అంగర కృష్ణ, ఎం.సుబ్బు ,అత్తిలి వెంకటరమణ ,మరివాడ బి.శివప్రసాద్, జి.రమణ ,నందికోళ్ళ అన్నవరం ,విజయ్ ,చిన్నికృష్ణ ,పలువురు టిడిపి కార్యకర్తలు అబిమానులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.



# టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకల సాక్షిగా వరదయ్యపాలెంలో బయల్పడ్డ తెలుగు తమ్ముళ్ల వర్గ విభేధాలు

**వరదయ్యపాలెం, జనవరి 23 (శ్రీచక్ర) :**

రెండు వర్గాలుగా విడిపోయి వేర్వేరుగా జన్మదినోత్సవ వేడుకలు అయోమయంలో కార్యకర్తలు.. ఆందోళనలో నాయకులు శాపంగా మారిన మండల పార్టీ నాయకత్వం సమన్వయలోపం.పార్టీ మండల నాయకత్వ నిర్లక్ష్య నిరంకుశ వైఖరిపై వ్యతిరేఖంగా వేరుగా జన్మదిన వేడుకలను నిర్వహించిన అసమ్మతివర్గం.ఎన్నికలవేళ.. వర్గపోరుగోల మండలంలోనే ఉండి ముఖం చాటేసిన మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నికలవేళ అధికార వైసీపీ ను ధీటుగా ఎదుర్కొని పార్టీ గెలుపు కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయంలో టీడీపీలో అసమ్మతి వర్గ పోరు టీడీపీకి తలనొప్పిగా మారింది.టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ జన్మదిన%శీ% సాక్షిగా వేడుకలను వరదయ్య పాలెంలో వేర్వేరుగా నిర్వహించడం చర్చాంసనీయం అయింది.మండలపార్టీ నాయకత్వ నిర్లక్ష్య నిరంకుశ వైఖరితో అవమానాలు పొంది ఆత్మాభిమానంని చంపుకోలేక వేరుగా నిర్వహించినట్టు అసమ్మతి వర్గం పేర్కొంది.ఇటీవల జరిగిన మండల పార్టీ కార్యక్రమాలలో కనీసం సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్య%శీ%తో తమని దూరంగా పెట్టడం వల్ల అవమానాలు భరించామని, దీనిపై ఇటీవల వివాదం జరిగినా తీరులో మార్పు లేకపోగా, తాజాగా లోకేష్ జన్మదిన వేడుకలకు పిలవక పోవడం వారిలో మరింత ఆగ్రహాన్ని కల్గించింది.వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద పన్నెం నిర్మల్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించగా, అంతకు రెట్టింపు స్థాయిలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ ,ప్రధాన కార్యదర్శి దశరదన్ కలిసి ఘనంగా వేడుకలను నిర్వహించి అన్నదానం చేపట్టారు. ఇలా రెండువర్గాలుగా విడిపోయి ఆధిపత్య ధోరణి తో వేడుకలు నిర్వహించడంతో పార్టీ కార్యకర్తలు అయోమయం కు ఆందోళన కు గురవుతున్నారు. ఎన్నికల వేళ ఇలాంటి పరిణామాలు పార్టీ కి తీరని నష్టం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పార్టీ నాయకులు ఆందోళనకు గురవుతున్నారు.అందరినీ కలుపుకొనిపోవడంలో పార్టీ మండల నాయకత్వం విఫలం కావడం, ఏకపక్ష వైఖరి, అసమ్మతి వర్గాన్ని దూరంగా పెట్టడం, కనీస సమాచారం





ఇవ్వకపోవడం వంటి కారణాలతో పార్టీలో విబేధాలకి దారి తీయడంతో వీటిని అరికట్టడానికి టీడీపీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని పార్టీ కార్యకర్తలు నాయకులు కోరుతున్నారు.

## ఆంధ్రరాష్ట్ర దశను మార్చగల యువనేత నారా లోకేష్ : డా చప్పిడి



**రామచంద్రపురం, జనవరి 23 (శ్రీచక్ర) :**

ఆంధ్ర రాష్ట్ర దశను మార్చగల యువనేత నారాలోకేష్ అని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం స్థానిక పాత బస్టాండ్ వద్ద సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పటి నుండి ప్రజల యొక్క కష్టాలను నేరుగా చూసి వారి బాధలను విని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కష్టాలను తీర్చే విధంగా నారా లోకేష్ అనేక హామీలను ప్రవేశ పెట్టడం జరిగిందని ముఖ్యంగా సరైన ఉద్యోగ అవకాశాలు లేక యువత ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారి కష్టాలు తీరాలంటే ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు అధికారంలోకి రావాలని లోకేష్ లాంటి యువ నాయకుడు ఈ రాష్ట్రానికి చాలా అవసరమని అన్నారు. ఈ సందర్భంగా డా. చప్పిడి, కె.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డా.కె.వి.వి సత్యనారాయణ డాక్టర్ ఇషా దీప్తి సుమారు 600 మంది రోగులకు మధుమేహ రక్తపోటు పరీక్షలు చేసి వారికి అవసరమైన నెలకి సరిపడా మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధూళి నాగమణి, వనుం ఉపేంద్రనాథ్,నేదూరి శేషగిరి,ఈతా ప్రసాద్, కొయ్య బంగారు బాబు, బుల్లబ్బులు, యాగా రాంబాబు, దూళి ప్రభాకర్,యాగ దుర్గారావు, దండు బోయిన త్రిమూర్తులు, నక్కా చంద్రరావు పాల్గొన్నారు, ప్రసాదజీ, నేదునూరి శ్రీనివాసరావు, నేదూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు డివిజన్ దాటు తేవేటుషతప్పదు



**బాలాయపల్లి, జనవరి 23 (శ్రీచక్ర) :**

వ్యవసాయ పంటలకు సంబంధించిన ఎరువులు డివిజనల్ దాటి విక్రయం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని గూడూరు వ్యవసాయ శాఖ ఏడి గోపీనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న రసాయనిక ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సంబంధించి రైతులకు మాత్రమే వ్యవసాయ ఎరువులను విక్రయించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా విక్రయిస్తే లైసెన్సులను రద్దుచేసి క్రిమి నల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.కోంత మంది ఎరువులు దుకాణ యాజ మాన్యం అధిక రేట్లకు అమ్మకాలు జరుగకుండా చూడాలని హెచ్చరించారు.ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష,బాలాయపల్లి సహాకార సంఘం అధ్యక్షుడు నల్లటి. రాంబాబు నాయుడు.తదితరలు ఉన్నారు.

# లోకేష్ జన్మదిన వేడుకలు



**బాలాయపల్లి, జనవరి 23 (శ్రీచక్ర) :**

మండల కేంద్రము లో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసంద ర్భంగా కేక్ కట్ చేసి పంపిణిచేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి రాయి సత్యం నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, యూనిట్ ఇంచార్జి తాళ్లూరి ప్రసాద్ నాయు డు, సి వెంకట కృష్ణమ నాయుడు,పులకంటి మురళి, బాబు రెడ్డి,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దిగువ వీరారెడ్డిపల్లిలో అటకెక్కిన పారిశుద్ధ్యం





**గూడూరు రూరల్, జనవరి 23 (శ్రీచక్ర) :**

కాలవ లలో పూడిక తీయకపోవడంతో కాలవ ల నిండా పేరుకుపోయిన బురద విపరీతమైన దుర్వాసనాల తో తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్న స్థానిక ప్రజలు స్థానికంగా సచివాలయ సిబ్బందికానీ,గూడూరు పురపాలక సిబ్బందికానీ పట్టించుకోని పరిస్థితి స్వయంగా వారివారి పరిసరా ప్రాంతాన్ని శుభ్రపరచకుంటున్న స్థానికులు ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు తమ ప్రాంతం వైపున చూసి.., దిగువ వీరారెడ్డి పల్లి ప్రజల ఆరోగ్యాలు రక్షించాలని వెరారెడ్డిపల్లి ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

## యువత అధ్వర్యంలో భారీగా యువ దళపతి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

**గూడూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**

జాతీయ ప్రధాన కార్యదర్శి, యువదళపతి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయం నందు యువత మరియు నాయకులు మధ్య భారీగా నిర్వహించిన పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు & నియోజకవర్గం ఇంచార్జ్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకుడు నారా.లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయం నందు యువత, టీ ఎన్ ఎస్ ఎఫ్, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలతో కలసి కేక్ కటింగ్ కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు నేతాజీ సుబాష్ చంద్ర బోస్ జయంతి రోజునే, మా యువ నాయకుని జన్మదినం కావడం చాలా సంతోషం అన్నారు రాష్ట్రంలో ప్రతి వాడ నందు వేసిన సీసీ రోడ్లు గాని, ప్రతి గ్రామం లో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లు గాని, మా యువ నాయకులు పంచాయతి రాజ్ మినిస్టర్ గా చేసిన అభివృద్ధే అని అన్నారు వారు చేసే ప్రతి పనిని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వస్తున్నారు చరిత్ర లో నిలిచిపోయే విదంగా యువగలం ముగింపు కార్యక్రమం చేశారు. అప్పటి నుండి ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుని ఉంది అని అన్నారు నారా లోకేష్ బాబు వారి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు,రాబోయే రోజులలో ఆయన తెలుగుదేశం పార్టీ ని ముందుండి నడిపిస్తారని, ఆ భగవంతుడు వారికి అష్ట ఐస్వర్యాలు, సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,గూడూరు పట్టణ/రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం.శ్రావణి రెడ్డి,కార్యదర్శి గుండాల భారతి,పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహులు,పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి,పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్, నియోజకవర్గ యువత అద్యక్షుడు మువ్వా చరణ్, పార్లమెంట్ యువత సభ్యులు కళ్యాణ్,వేముల సునీల్, గుండాల సందీప్,పురిణి దయాకర్,వెంకటసాయి,శ్రీకాంత్,పార్వతయ్య టీ ఎన్ ఎస్ ఎఫ్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి జాతర ఊరేగింపు



**భీమవరం, జనవరి 23 (శ్రీచక్ర) :**

గునుపూడి గ్రామ దేవత శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి 33 వా మహా జాతర సందర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి పొలిమేర విస్సా కోడేరు వంతెన భారతి విద్యా భవన్ రోడ్డు వద్ద నుండి అమ్మవారి ప్రభ మహోత్సవం ను గ్రామోత్సవం డప్పు వాయిద్యాలతో కేరళ ప్రత్యేక బృందం వారిచే తీన్మార్ డప్పులు తో శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా బొక్కవారిపాలెం పొలిమేర దేవతకు ధూప దీప నైవేద్యాలతో అత్యధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోపరేటివ్ మార్కెట్ సొసైటీ చైర్మన్ వెంద్రా వెంకటస్వామి చేతుల మీదుగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ గత 33 ఏళ్లుగా రజక యూత్ అసోసియేషన్ వారు నిర్వహించే జాతర కార్యక్రమం లో భీమవరంలో ప్రప్రదంగా అమ్మవారి ప్రభ ఉత్సవం ద్వారా ఎంతో మంది భక్తులు దర్శించుకుంటున్నారని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని జాతర నిర్వాహకులను అభినందించారు. రజక యూత్ నాయకులు మాట్లాడుతూ అమ్మవారి ప్రభ మహోత్సవం భీమవరం సరిహద్దు పొలిమేర నుండి బుధవారం మార్కెట్, వీరమ్మ పార్కు, నాచు వారి సెంటర్, 18వ వార్డు మీదుగా నుండి అమ్మవారి గుడికి చేరుకుంటుందని భక్తులు అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుబ్బల తమ్మయ్య, బొక్క చంద్రమోహన్, అమనాపు అప్పారావు, దొమ్మేటి సుబ్బయ్య, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఎదునూరి గంగాధర్ తిలక్, గరగపర్తి మల్లేశ్వరరావు, రజక యూత్ నాయకులు కార్యకర్తలు, శ్రీ ఆదిలక్ష్మి రజక సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుడుపై దాడి దారుణం





**బాలాయపల్లి, జనవరి 23 (శ్రీచక్ర) :**

రైతుకు వ్యవసాయ కూలిపనికకి వెళ్లిన దళితుడు దార వెంకటయ్య పై దాడి చేయడంతో దారుణ మని మంగళవారం తహసీల్దారు కార్యాలయం వద్ద కూలీలు నిరసన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూలీ పనులకు వెళ్ళాడు తప్పా.పూట గడవక రైతుకు పనికి వేళ్ళేతే వారు గొడవలు వాళ్ళు చూసుకోవాలి కూలీలపై దాడి చేయడం కూలం పేరుతో దూషించడం దారమన్నారు.నర్రవూల.నాగయ్య నాయుడు,శ్రీనువాసులు నాయుడులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.నిమ్మ రైతు నరేష్ అనే రైతుకు నిమ్మ చెట్లు తోవ్వేందుకు 6 మంది కూలీలు వెళ్ళారు. అతను వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన నాగయ్య నాయుడు,శ్రీనివాసులు నాయుడులు కులం పేరుతో పర్శు పదజాలం వాడుతూ దాడి చేయడంతో స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో ఆయనతో కూలి పనులకు వెళ్లిన తోటి కూలీలు గూడూరు ఆసుపత్రికి తరలించన సంఘటన అందరికి తెలిసిందే..వారు దళితులను బెదిరించటం ఆనవాయితీ వారిని అడిగే వారే గ్రామములో లేరు వెంటనే ప్రభుత్వం స్పందించి వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : ఎంవీఐ సునీల్



**గూడూరు, జనవరి 23 (శ్రీచక్ర) :**

గూడూరు రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం గూడూరు పట్టణంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రాంగణంలో రోడ్డు నిబంధనలపై ఆర్టీఓ ఆదినారాయణ రచించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ సునీల్ రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ఏ అధ్యక్షులు రాహుల్, కరీం, రమేష్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంతోషం వ్యక్తం చేసిన అంగన్‌వాడీలు




**కోట, జనవరి 23 (శ్రీచక్ర) :**

అంగన్వాడీల పలు సమస్యలుపై ప్రభుత్వం స్పందించినందుకు స్థానిక కోట అంగన్వాడీ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోట మండలంలోని ఐసీడీఎస్ కోట ప్రాజెక్ట్ నందు కోట,వాకాడు,చిట్టమూరు మండలాల అంగన్వాడీ ఉద్యోగస్థులు మాట్లాడుతూ తమ డిమాండ్ లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్‌లు పాల్గొన్నారు.

## గూడూరు వైసీపీ అభ్యర్థి మేరీగ మురళీధర్‌తో సమీక్షా సమావేశం

- వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ రెడ్డి నివాసంలో రాజకీయ చర్చలు

**కోట, జనవరి 23 (శ్రీచక్ర) :**



త్వరలో రానున్న ఎన్నికల్లో గూడూరు వైసీపీ అభ్యర్థి మేరిగ.మురళి ఎమ్మెల్యే గెలుపు కోసంగా స్థానిక వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని పలువురు ముఖ్య వైసీపీ నాయకులతో చర్చలు జరపడం జరిగింది. అనంతరం కాసేపు మేరీగ.మురళి స్థానిక వైసీపీ నాయకులతో రాబోవు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా గూడూరు డివిజన్ స్థాయిలో మండల పరిధిలోని అన్ని పంచాయితీల్లో వైసిపి పార్టీ గెలుపు కోసంగా ప్రణాళిక బద్ధమైన పలు నియమాలు,జాగ్రత్తలు తీసుకుని ప్రజలతో మమేకం అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కోట మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి,కోట బిట్టు టు ఎంపీటీసీ షేక్.మొబిన్ భాష,వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి. హరిచంద్రా రెడ్డి,చెందోడు వైసిపి నాయకులు దేవా రెడ్డి.నాగూర్ రెడ్డి,నరమాల.వెంకటరమణయ్య,తదితర వైసీపీ నాయకులు అద్దాల. శివకుమార్,పలువురు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## జననీ జన్మబూామిశ్చ..! (ఆధ్యాత్మికం)

**అయోధ్య, జనవరి23(శ్రీచక్ర) :**

అయోధ్య శ్రీరామచంద్రుడు తన ప్రతాపంతో లంకాధీశుని సంహరించాడు. భువిలోని ప్రజలూ, దివిలోని దేవతలూ కూడా సంతోషించారు, సంబరాలు చేసుకున్నారు. రావణాసురుడి లంక వైభవానికి లక్ష్మణాదులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. అప్పుడే లంకాధిపతిగా అభిషిక్తుడైన విభీషణుడు– లంకలో కొన్నాళు విశ్రాంతి తీసుకుని వెళ్లమని శ్రీరాముణ్ణి అభ్యర్థించాడు. లక్ష్మణ, సుగ్రీవులు సహా అందరికీ అది ఆమోదయోగ్యం, ఆనందదాయకంగా తోచింది. కానీ జానకీనాథుడు ఆ విన్నపాల్ని సున్నితంగా తిరస్కరిస్తూ 'లక్ష్మణా! లంక ఎంత సువర్ణ మయమైనా, నాకు మనస్కరించటం లేదు' అన్నాడు. అంతేకాదు 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.. కన్నతల్లి, జన్మభూమి స్వర్గం కన్నా ఉన్నతమైనవి' అని స్పష్టం చేశాడు. ఆ జగదేకపతి శ్రీరాముడి జన్మభూమి మరేదో కాదు.. అయోధ్య అనే సుందర సుసంపన్న ప్రదేశం. నాటి త్రేతాయుగం నుంచి నేటి కలియుగం వరకు ఆ అయోధ్య అశేష జనవాహినికి పుణ్యస్థలం.తాను అవతరించినందుకే కాదు, అసమాన శౌర్య ప్రతాపాలకు, ఆధ్యాత్మిక అనుభూతులకు ఆలవాలమైనందుకే రామయ్యకు ఆ ప్రాంతమంటే అంత ప్రీతి. రఘురాముడికి ప్రాణప్రదమైన అయోధ్యలో, ఆ దాశరథి పేరిట నిర్మించిన మందిరంలో, ఆ దివ్య మూర్తికి నిన్నటి రోజు ప్రాణప్రతిష్ఠ జరిగినందుకు అశేష రామభక్తులకు మహా ఆనందదాయకం.

## ప్రత్యేకహోదా కోసం ఏం చేశారో చెప్పండి

- బిజెపికి ఊడిగం చేస్తున్న వారు ఎలా పోరాడతారు
- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అధికార పార్టీ విఫలం
- శ్రీకాకుళం పర్యటనలో వైఎస్ షర్మిల విమర్శలు

**శ్రీకాకుళం,జనవరి 23(శ్రీచక్ర) :**

ప్రత్యేక మోదా సాధిస్తామని అన్నవారు ఎక్కడ పోయారని పిసిసి చీఫ్ షర్మిల ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు బిజెపికి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ ప్రజలు బీజెపికి చెందిన ఒక్క ఎమ్మెల్యేను గాని ఎంపీని గానీ గెలిపించారా అని అడిగారు. కానీ 23 మంది లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులందరూ బీజేపీకి బానిసలు అయ్యారని ఘాటుగా స్పందించారు. ఏపీనీ ఈరోజు బీజేపీ ఏలుతోందన్నారు. ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరని బీజేపీని జగన్ ఒక్కరోజైనా ప్రశ్నించింది లేదన్నారు. కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. మరి ఇచ్చిన హామీ ఏమైంది.. దీనికి సమాధానం చెప్పాలని నిలదీశారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాజకీయంగా దూకుడు పెంచారు. ఇచ్చాపురం నుంచి తన యాత్రను చేపడతానన్నారు. అందులో భాగంగా ఇచ్చాపురంలో ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పై కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. కానీ అది నిజం కాదు. వాస్తవం వేరే ఉందన్నారు. సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డిని ఎంతగా గౌరవిస్తుందో ఆమెను కలిసినప్పుడు నాకు అర్థం అయిందన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయాక ఆయన పేరు కూడా సీబీఐ లిస్టులో చేర్చారు అన్నారు. ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలిసికూడా రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టగలనా అని తన చేతిలో చేయి పెట్టి కళ్ళల్లోకి చూసి చెప్పారన్నారు. ఇది తెలియక చేసిన పొరపాటు కావచ్చు, తెలిసి చేసింది అయితే కాదన్నారు. ఇది రాజశేఖర్ రెడ్డి రక్తం, రాజశేఖర్ రెడ్డి బిడ్డ చెబుతున్న మాట అని ప్రజలకు తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి ఏ రోజు బీజేపీ సిద్ధాంతాలతో ఏకీభవించలేదు. ఎందుకంటే బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ఈరోజు ఏపీలో జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలందరూ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఆ పార్టీకి బానిసలు అయిపోయారని స్పందించారు. ఏపీ ప్రజలను కూడా ఆ పార్టీకి బానిసలు చేయాలని చూస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ మేలు కోరుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆఖరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం అని పేర్కొన్నారు. మనసుపెట్టి ప్రజలంతా ఆలోచించండి.. రాజశేఖర్ రెడ్డి బిడ్డను ఆశీర్వదించండని కోరారు.

## రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తం చేశారు. ఇక, మేఘాలయలో యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ ఇష్టాగోష్ఠికి స్థానిక అధికారులు అనుమతులు ఇవ్వలేదు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై రాహుల్ గాంధీ మరోసారి ఫైర్ అయ్యారు. తానంటే హిమంత బిశ్వ శర్మకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.అసోం సీఎం హిమంత బిశ్వ ర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరులైన ముఖ్యమంత్రులలో ఒకరని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. తన యాత్రకు బీజేపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. తనను ఎంత ఇబ్బంది పెడితే అంత మంచి జరుగుతుందన్నారు. తనను కావాలనే కాలేజీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. బీజేపీ తీరును యావత్ దేశం గమనిస్తోందన్నారు. మంగళవారం రాజధాని గౌహతి సమీపంలోని ఖానాపరాలో భారత్ జోడో యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులపై లాఠీ చార్చ్ చేశారు. వర్శిటీ బయటే మాట్లాడిన రాహుల్ తాను విద్యార్థులను కలిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందులేంటని ప్రశ్నించారు.

## జనమే జగన్‌ను గద్దె దింపుతారు

- స్టార్ కాంపెయినర్ వ్యాఖ్యలపై సోమిరెడ్డి ఆగ్రహం

**అమరావతి,జనవరి 23(శ్రీచక్ర) :**

ఉరవకొండ సభలో ముఖ్యమంత్రి జగన్ చెప్పిన స్టార్ క్యాంపెయినర్ల అంశంపై తెలుగుదేశం మండిపడింది టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఈ రోజు జగన్ చెప్పింది 100 శాతం నిజమని.. 2024 ఎన్నికలకు జనమే స్టార్ క్యాంపెయినర్లు అని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే ఎన్నికల యుద్ధంలో సామాన్య ప్రజలే స్టార్ క్యాపెంయినర్లన్నారు. జగన్‌ను నమ్మి మోసపోయిన ప్రతి నిరుద్యోగి ఒక స్టార్ క్యాంపెయినర్ అని అన్నారు. దగా పడ్డ ప్రతి అన్నదాత ఒక స్టార్ క్యాంపెయినర్ అని అన్నారు. ప్రభుత్వ బాదుడుతో బలైన ప్రతి పేదవాడు ఒక స్టార్ క్యాంపెయినర్ అన్నారు. అణిచివేతకు గురైన ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరుడు కూడా వైసీపీని కూల్చే స్టార్ క్యాంపెయినర్లు అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ ట్వీట్ చేశారు. ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. చంద్రబాబుకు స్టార్ క్యాంపెనర్లు ఉన్నారని.. పక్క రాష్ట్రంలో నివసిస్తున్న పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, ముగ్గురు మీడియా అధిపతులు చంద్రబాబు నాయుడుకు స్టార్ క్యాంపెనర్లే అంటూ విమర్శించారు. రాష్టాన్ని అడ్డంగా విభజించిన కాంగ్రెస్‌లో చంద్రబాబు స్టార్ క్యాంపెనర్లు ఉన్నారని అన్నారు. చంద్రబాబు కోసం పనిచేసే స్టార్ క్యాంపెనర్లు మేధావులుగా ఫీలవుతున్నారని ఎద్దేవా చేశారు. 'ప్రతి పేద ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న మీ బిడ్డకు స్టార్ క్యాంపెనర్లు లేరు. మీ బిడ్డకు ఉన్న స్టార్ క్యాంపెనర్లు మీరే' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## పులులును చంపడం నేరం

- అలాంటి చర్యలను సమించేది లేదు
- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్,జనవరి 23(శ్రీచక్ర) :**

అటవీ ప్రాంతాల్లోని పులుల సంరక్షణలో అటవీ శాఖ అధికారులకు అందరూ సహకరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి గ్రామంలో మంగళవారం అటవీ అధికారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు చెక్కులు పంపిణీ చేశారు. పులులకు క్రిమి సంహారక మందులు, కరెంట్ వైర్లు పెట్టి అంతమొందించడం దారుణమని ఎమ్మెల్యే పాల్వాయి అన్నారు. తమ పశువులను దాడి చేసి చంపేస్తున్నాయనో.. తమపై దాడి చేస్తున్నాయనే భయంతో రైతులెవరూ ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, పోడు రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అటవీ భూముల విషయంలోనూ అటవీ అధికారులు వారిని ఇబ్బంది పెట్టడం మానుకోవాలని సూచించారు. వారి జీవన భృతి విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఉన్న భూమిని వదిలేది లేదు, కొత్త భూమిని కొట్టేది లేదు అనే నినాదాన్ని గ్రామస్థులు, రైతులు, అటవీ శాఖ అధికారులు అమలు చేయాలని చెప్పారు. అనంతరం పులి దాడిలో చనిపోయిన పశువుల యజమానులకు చెక్కుల పంపిణీ, స్కూల్ పిల్లలకు అటవీ శాఖ అధికారుల అధ్వర్యంలో బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ నీరజ్ కుమార్, జెడ్పీ ఇంఛార్జీ ఛైర్మన్ కోనేరు కృష్ణ రావు, రూరల్ సీఐ నాగరాజు, రమాదేవి, ఎస్ఐ సానియా, సర్పంచ్ లు ముంజం రమేష్, పుల్ల అశోక్, జంగు, లబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

**హైదరాబాద్,జనవరి 23(శ్రీచక్ర) :**

రానున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో కార్యకర్తల సమావేశాలు ప్రారంభించనుంది. సంస్థాగతంగా కార్యకర్తలను ఉత్తేజపర్చేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా ఆఫీస్ బేరర్ల మీటింగ్‌ల్లో పాల్గొననున్నారు. వీటిలో భాగంగా తొలి సమావేశం తెలంగాణలో జరగనుంది. ఇటీవలే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవర్ మీటింగ్‌లో ఖర్గే పాల్గొంటారు. జనవరి 28వ తేదీన ఉత్తరాఖండ్, 29న ఒడిస్సా, ఫిబ్రవరి 3న దిల్లీ, 4న కేరళ, 10న హిమాచల్ ప్రదేశ్, 11న పంజాబ్, 13న తమిళనాడు, 15న ఝార్ఖండ్ సమావేశాలు నిర్వహించ నున్నారు.

## రాముడి ప్రాణప్రతిష్ట..
# నాకు ప్రత్యేకం

**నటి లావణ్యత్రిపాఠి వెల్లడి**

అయోధ్యలో బాలరాయుని ప్రాణప్రతిష్ఠ సోమవారం శోభాయమానంగా జరిగింది. ఈ సందర్భంగా మెగా కోడలు లావణ్య త్రిపాఠీ ఓ ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. అయోధ్యలో పుట్టిన ఆమె ఆ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంది. రాముని జన్మస్థలమైన అయోధ్యలో పుట్టిన నేను ప్రాణ ప్రతిష్ట వేడుకను తిలకించటం అదృష్టంగా భావిస్తున్నాను. నాతో సహా భారతీయులందరికీ ఇది గర్వించదగ్గ విషయం. ఈ పండగ వాతావరణంలో నేను రామ్ పరివార్ జ్యువెలరీ ధరించడం సంతోషంగా ఉంది. విగ్రహ ప్రాణప్రతిష్ట కేవలం అయోధ్యలోనే కాదు దేశమంతా ప్రాధాన్యత సంతరించుకుంది. దేశమంతా ఏకతాటిపైకి వచ్చి రాముడి రాకను సంబరాలు చేసుకుంటోంది. ఇది మనందరినీ ఏకం చేసే ఉత్సవం. ఇది మనలో ఐకమత్యాన్ని, అన్ని వర్గాలవారూ ఒక్కటే అన్న భావాన్ని పెంపొందిస్తుంది. మనసులో అపార భక్తిని నింపుకుందాం.. అయోధ్యలోనే కాకుండా దేశమంతా శాంతియుతంగా ఉండాలని కోరుకుందాం.. జై శ్రీరామ్' అని తన పోస్ట్‌లో పేర్కొంది మెగా కోడలు లావణ్యా త్రిపాఠీ. ఈ పోస్ట్‌కు చీరకట్టులో ఉన్న ఫోటోను జత చేసింది. శ్రీరామపట్టాభిషేకాన్ని సూచిస్తున్నట్లుగా ఉన్న రామ్ పరివార్ ఆభరణం ఆకట్టుకుంది. ఆ ఆభరణాన్ని ధరించి అయోధ్య రామాలయ ప్రారంభ కార్యక్రమాన్ని సెలబ్రేట్ చేసుకుంది లావణ్య త్రిపాఠీ.






## లావణ్య త్రిపాఠీ, బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్

**మిస్ పర్‌ఫెక్ట్ వెబ్ సీరిస్**

తెలుగు వెబ్ సిరీస్‌లు ఇప్పుడు విరివిగా వస్తున్నాయి. ప్రముఖ నటి లావణ్య త్రిపాఠీ, బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో పోషించిన 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ని నిన్న విడుదల చేశారు. ఈ వెబ్ సిరీస్‌లో అభిజీత్ మెయిన్ రోల్ చేస్తున్నారని అన్నప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను అని చెప్పాడు దర్శకుడు విశ్వక్. 'నేను బిగ్ బాస్ చూడలేదు, కానీ అభిజీత్ చేసిన 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్', మరికొన్ని ప్రాజెక్ట్స్ చూశాను. తను ఆడిషన్ ఇవ్వాల్సిన అవసరం లేకున్నా..ఈ సిరీస్ కోసం ఆడిషన్ ఇచ్చాడు'. అని చెప్పాడు దర్శకుడు. ఇందులో లావణ్య లీడ్ రోల్ చేస్తున్నారు అనగానే ఆమె చేసిన 'అందాల రాక్షసి' లో ఆమె పర్ ఫార్మెన్స్ ఎలా ఉందో అలాంటి పర్ ఫార్మెన్స్ ఈ వెబ్ సిరీస్ లో కూడా తీసుకురావాలని అనుకున్నాను. కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడం అంటే నాగార్జునకి చాలా ఇష్టం. న్యూ టాలెంట్ ను వెలుగులోకి తీసుకురావడమే ఈ సంస్థ ఉద్దేశం. ఇప్పుడు ఈ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ తో మేము అదే ప్రయత్నం చేశాం, అని చెప్పారు నిర్మాత యార్లగడ్డ సుప్రియ. ఈ జర్నీలో హాట్ స్టార్ చాలా సపోర్ట్ చేసింది. ఈ సిరీస్ కోసం చాలా మంది అమ్మాయిలు నో చెప్పిన క్యారెక్టర్ చేస్తానంటూ ముందుకు వచ్చి తన గట్స్ ఎంటో ప్రూవ్ చేసింది అభిజ్ఞ. 'సోగ్గాడే చిన్ని నాయన' టైమ్ నుంచి లావణ్యతో నాకు మంచి స్నేహం ఉంది. మిస్ పర్ఫెక్ట్ కు తనే పర్ఫెక్ట్ అనిపించింది. ఒక చిన్న కథలో బలమైన క్యారెక్టర్స్ ఉండి మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. ఫిబ్రవరి 2న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో చూడండి, అని చెప్పారు సుప్రియ. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం రోజున మా సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది అని చెప్పారు ఈ వెబ్ సిరీస్ లో ప్రధాన పాత్ర పోషిస్తున్న లావణ్య త్రిపాఠి. 'ఈ సిరీస్ స్టార్ట్ చేసినప్పుడు నేను మిస్ పర్ఫెక్ట్. సిరీస్ కంప్లీట్ అయ్యేలోపు మిసెస్ పర్ఫెక్ట్ అయ్యాను. ఈ సిరీస్ కు ముందు నేను చేసిన కొన్ని ప్రాజెక్ట్స్ కు స్ట్రెస్ ఫీలయ్యాను. అలాంటి టైమ్ లో 'మిస్ పర్ఫెక్ట్' లాంటి ఒక స్క్రిప్ట్ దొరకడం రిలీఫ్ లా ఫీలయ్యాను. పాజిటివ్ ఫీలింగ్ కలుగుతోంది. అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట అభిజీత్ ముహూర్తంలో చేశారు. నా లైఫ్ లో ఇది మర్చిపోలేని సందర్భం అనుకుంటా, అని చెప్పాడు ఈ వెబ్ సిరీస్ లో లీడ్ యాక్టర్ గా వేసిన అభిజీత్. 'అన్నపూర్ణ సంస్థలో పనిచేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. ఈ వెబ్ సిరీస్ స్క్రిప్ట్ బాగా నచ్చింది,లావణ్య గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది, అని చెప్పాడు అభిజిత్.

# ఇండియానా జోన్స్‌లా మహేశ్ సినిమా


సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, అగ్ర దర్శకుడు రాజమౌళి కలయికలో 'ఎస్‌-ఎస్‌ఎంబీ29' రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని సినీ ప్రియులు ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ చిత్ర రచయిత వి.విజయేంద్ర ప్రసాద్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమా గురించి అప్‌డేట్ ఇచ్చారు. ఆ చిత్రం 'ఇండియానా జోన్స్'లా ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికి ఈ సినిమాకి టైటిల్ ఖరారు కాలేదు. కథ ఎక్కువగా అడవి నేపథ్యంలో సాగుతుంది. పీరియాడికల్ కథ కాదు. స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. 'ఈ సినిమాతో మహేశ్‌బాబు ఇమేజ్ మరింత పెరిగే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు 'ఏ సినిమాలో అయినా ప్రధాన పాత్ర పోషించే నటులకు మంచి గుర్తింపురావాలని మా వంతు ప్రయత్నం చేస్తాం' అని విజయేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అంతే కాదు బాలీవుడ్‌లో 'బజరంగి భాయిజాన్' సీక్వెల్ కథ పూర్తయిందని, సల్మాన్‌ఖాన్‌కు వినిపించానని చెప్పారు. చిత్రీకరణ ఎప్పుడు ప్రారంభమవు తుందనేది చూడాలన్నారు. తన డ్రీమ్ ప్రాజెక్టు అయిన 'సీత'ను హాలీవుడ్ స్థాయిలో రూపొందిస్తామని, ఆ పాత్రకు సరిపడ కొత్త నటి కోసం అన్వేషిస్తున్నామని చెప్పారు.




# ముంబై ఆస్పత్రి నుంచి సైఫ్ డిశ్చార్జ

దేవర షూటింగ్‌లో గాయపడ్డ సైఫ్ అలీఖాన్ కోలుకుని ఇంటికి చేరాడు. మోకాలి శస్త్రచికిత్స అనంతరం బాలీవుడు నటుడు సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రి నుంచి మంగళవారం డిశ్చార్జి అయ్యారు. సైఫ్ అలీ ఖాన్ ఆస్పత్రి నుంచి తన కారులో వెళుతూ కనిపించారు. ఇలా గాయాలవడం, సర్జరీ వంటివి తమ వృత్తిలో భాగమని అంతకుముందు సైఫ్ పేర్కొన్నారు. అద్భుతమైన శస్త్రచికిత్స నిపుణుల పర్యవేక్షణలో చికిత్స జరగడం పట్ల సంతోషంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. తనపై ప్రేమ కురిపిస్తున్న శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఇక హైదరాబాద్‌లో దేవర షూటింగ్ చిత్రీకరణ సమయంలో సైఫ్ అలీఖాన్ భుజానికి గాయమైంది. దీంతో సైఫ్ అలీఖాన్ ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో చేరాడు.





# సిద్ధార్థ్ రాయ్ ట్రైలర్ విడుదల

చాలా చిత్రాల్లో బాల నటుడిగా నటించిన దీపక్ సరోజ్ ఇప్పుడు కథానాయకుడిగా నటించిన చిత్రం 'సిద్దార్థ్ రాయ్'. దీనికి వి యశస్వి దర్శకత్వం వహించాడు. రధన్ సంగీతాన్నందించిన ఈ సినిమా ట్రైలర్ ఈరోజు విడుదలైంది. ఇందులో దీపక్ సరోజ్ సిద్దార్థ్ రాయ్ గా కనిపిస్తాడు, అలాగే అతని పాత్రకి రెండు వైవిధ్యాలున్నాయని అర్థం అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ చూసాక ఇది కొంచెం అర్జున్ రెడ్డి సినిమాతో పోలుస్తారు అని అనిపిస్తోంది. ఈ సినిమా టీజర్ గత సంవత్సర విడుదలైంది, అప్పుడే ఈ సినిమా ఒక విభిన్నమైన ప్రేమకథా చిత్రమని తెలిసింది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ చూసాక ఈ సినిమా కచ్చితంగా వైవిధ్యంగా వుండబోతోంది అని కూడా తెలుస్తోంది. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు ఈ సినిమాకి పనిచేశారని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. కెమెరా శ్యామ్ కె నాయుడు, ఎడిటర్ ప్రవీణ్ పూడి పనిచేస్తుండగా ఈ సినిమాకి నిర్మాతలు జయ ఆడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ బోయిన. కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వి.యశస్వి. ఈ సినిమా ఫిబ్రవరి లో విడుదలవుతుందని ఈరోజు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో చెప్పడం జరిగింది. ఇందులో కథానాయికగా తన్వి నేగి నటించగా, కీర్తన ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనుంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**